విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ అంశములపై నిర్ణయము కొరకు

**ది.24-11-2010 న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ, తేది: 22-11-2010. విజయవాడ నగరపాలక సంస్థ.

1/34 - ది.27-10-2010 న జరిగిన తీర్మానములను ధృవపరచుట గురించి.

2/35 - విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయము మెయిన్ గేటు ఎదురుగా గల కాలువ ప్రక్కన గల ప్రదేశము (18 x 15 చ.అ.) నందు విజయవాడ నగరపాలక సంస్థ వారిచే నిర్మించబడు ఫుడ్ కోర్టు నిర్వహణ కొరకు స్వాధీనము చేసిన తేదీ నుండి 3 సంవత్సరముల కాలమునకు లీజుకిచ్చుటకుగాను ది.26-9-2010 తేదీన వార్త దిన పత్రిక నందు టెండరు-కం-బహిరంగ వేలము నోటీసు ప్రచురించడమైనది. ఆఫీసు వారు నిర్ణయించిన నాన్-రిఫండబుల్ గుడ్‌విల్ రూ.2,00,000/-లు చొప్పున చెల్లించు పద్ధతిపై నెలకు అద్దె రూ.30,000/-లుగా నిర్ణయించబడినది. సదరు నెలసరి అద్దెపై టెండరు-కం-బహిరంగ వేలము ది.04-10-2010న నిర్వహించబడినది. టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనిన టెండరుదారుల వివరములు వారు ఆఫరు చేసిన నెలసరి అద్దె వివరములు క్రింద తెలియజేయడమైనది.

| Sl. No. | Name of the Tenderer Sarvasri / Smt. | Monthly Rent fixed by the Office Rs. | Monthly rent Amount offerered in sealed Tender Rs. | Monthly rent Amount offered in Open auction Rs. | E.M.D. Paid Rs. |
|---|---|---|---|---|---|
| 1 | B.C.Konda Reddy | 30,000/- | 26,000/- | 37,500/- | 50,000/- |
| 2 | Sk. Basheer | 30,000/- | 18,000/- | --- | 50,000/- |
| 3 | Abdul Jabbar | 30,000/- | 10,000/- | --- | 50,000/- |
| 4 | Ch. Krishna | 30,000/- | 30,160/- | 38,000/- | 50,000/- |

విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయము మెయిన్ గేటు ఎదురుగా గల కాలువ ప్రక్కన గల ప్రదేశము (18 x 15 చ.అ.) నందు నగరపాలక సంస్థ వారిచే నిర్మించబడు ఫుడ్ కోర్టు నందు విక్రయించు ఆహార పదార్థముల రేట్లను నగరపాలక సంస్థ వారు నిర్ణయించెదరు. సదరు ఫుడ్ కోర్టు పనిచేయు వేళలను నగరపాలక సంస్థ వారిచే నిర్ణయింపబడును.

పై తెల్పిన స్టేట్‌మెంట్ ప్రకారము బహిరంగ వేలము నందు శ్రీ చిప్పల క్రిష్ణ, S/o. ఆంజనేయులు గారు రూ.38,000/-లు హెచ్చు నెలసరి అద్దె ఆఫరు చేసినందున, సంవత్సర అద్దె మొత్తము (రూ.38,000 x 12) రూ.4,56,000/-లు చెల్లించిన తదుపరి స్వాధీనము చేసిన

తేదీ నుండి 3 సంవత్సరములు లీజుకిచ్చుటకు మరియు లీజు నిబంధనల ప్రకారము నగరపాలక సంస్థ వారిచే నిర్మింపబడు ఫుడ్ కోర్టును శ్రీ చిప్పల క్రిష్ణ, S/o. ఆంజనేయులు గారికి లీజుకిచ్చు విషయములో స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N5-142913 / 2010).

3/36 - ది.27-9-2010 తేదీ గల శ్రీ టి.సుధాకర్ గారి అర్జీ నందు పాత కాళేశ్వర రావు మార్కెట్ సౌత్ బ్లాక్ మొదటి అంతస్థులో గల షాపు నెం.SB 40, 41, 42, 43, 44A, 44B మరియు 45 షాపులు ఖాళీగా ఉన్నందున మొత్తము 7 షాపులు తీసుకొని భోజనం హోటల్ పెట్టుకొని వ్యాపారము చేసుకొనుటకుగాను సదరు 7 షాపులకు ఆఫీసు వారు నిర్ణయించిన ప్రకారము గుడ్‌విల్ మరియు సెక్యూరిటీ డిపాజిట్లు చెల్లించగలమని తెలియజేయుచూ, సదరు షాపులకు నీటి సరఫరా మరియు మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకొనుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరినారు.

పాత కాళేశ్వర రావు మార్కెట్టులోని షాపు నెం. SB40, 41, 42, 43, 44A, 44B మరియు 45 షాపులు గత 5 సంవత్సముల నుండి ఖాళీగా ఉండి ప్రతి రెండు నెలలకు ఒక పర్యాయము టెండర్లు పిలిచినప్పటికినీ ఎవరునూ పాల్గొని యుండలేదు. 2010వ సంవత్సరములో జూలై మరియు ఆగష్టు నెలలో పై షాపులకు టెండర్లు పిలిచిననూ ఎవరునూ పాల్గొనియుండలేదు. పై ఒక్కొక్క షాపునకు గుడ్‌విల్ రూ.25,000/-లుగా కలదు. ప్రతి షాపునకు అద్దె మరియు విస్తీర్ణము ఈ క్రింది విధముగా కలవు.

| షాపు నెం. | నెలసరి అద్దె రూ. | షాపు విస్తీర్ణము చ.అ.లలో |
|---|---|---|
| SB40 | 4,508 | 644 |
| SB42 | 4,508 | |
| SB41 | 1,960 | 280 |
| SB43 | 1,960 | |
| SB45 | 1,960 | |
| SB44A | 2,254 | 322 |
| SB44B | 2,275 | 325 |
| | 19,425 | |

గత 5 సం.ముల నుండి పై తెలిపిన 7 షాపులు ఖాళీగా వుండుట వలన అద్దె రూపంలో రూ.11,65,000/-లు నగరపాలక సంస్థకు నష్టము వాటిల్లినది.

కావున అర్జీదారుడు కోరిన విధముగా 7 షాపులను కేటాయించుటకు ఒక్కొక్క షాపుకు రూ.25,000/-లు చొప్పున 7 షాపులకు రూ.1,75,000/-లు గుడ్‌విల్‌గాను, నెలసరి అద్దె రూ.25,000/-లు నిర్ణయించి 6 నెలల అద్దె రూ.1,50,000/-లు సెక్యూరిటీ డిపాజిట్టుగాను వసూలు చేసి పైన పేర్కొన్న 7 షాపులను శ్రీ టి.సుధాకర్ గారికి కేటాయించు విషయములో తగు నిర్ణయము తీసుకొనుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎన్.1-151855 / 2010).

4/37- శ్రీ వెన్నా భాస్కర్ వారి యొక్క దరఖాస్తు తేది: 07-10-2010 నందు న్యూ కె.జి. మార్కెట్టు నేల అంతస్థులోని షాపు నెం.B225 నందు తాను మరియు శ్రీ సి.హెచ్. శ్రీరాములు గారు కలసి జాయింటుగా వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీ సి.హెచ్. శ్రీరాములు గారు వ్యాపారము నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ సి.హెచ్. శ్రీరాములు గారు వారి యొక్క దరఖాస్తు తేది.07-10-2010 నందు సదరు షాపు నెం.B225 ను శ్రీ వెన్నా భాస్కర్ గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-2-2001 ననుసరించి శ్రీ వెన్నా భాస్కర్ గారు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.1,777/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.42,648/-లు డి.డి.నెం.825505, తేది:21-9-2010 ద్వారా చెల్లించినారు (బి.ఏ. నెం.1371 తేది:12-10-2010). 2. పార్టనర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకార పత్రము యిచ్చియున్నారు.

దరఖాస్తుదారు శ్రీ వెన్నా భాస్కర్ గారు షాపు పేరు మార్పిడి నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజు కాలము 19-11-2005 నుండి 18-11-2008 వరకు నెలసరి అద్దె రూ.1,777/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. (గవర్నమెంటు వారి ఆదేశముల ప్రకారము లీజు కాలము పెంపుదల చేసియుండలేదు) సదరు షాపునకు 9/2010 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీ వెన్నా భాస్కర గారు సదరు షాపు నందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో న్యూ కె.జి. మార్కెట్టు నేల అంతస్థులోని షాపు నెం.B225 ప్రస్తుత లీజుదారైన శ్రీ సి.హెచ్. శ్రీరాములు గారి పేరు తొలగించి శ్రీ వెన్నా భాస్కర్ గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్.1-153859 / 2010)

5/38 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన రాజీవ్ గాంధీ పార్కు, రాఘవయ్య పార్కు, అంబేద్కర్ పార్కు మరియు కె.ఎల్. రావు పార్కు లందు ఫుడ్ కోర్టుల నిర్మాణము మరియు నిర్వహణ కొరకు 3 సంవత్సరముల కాలమునకు లీజుకిచ్చుటకుగాను ది.12-08-2010న సాక్షి దిన పత్రిక నందు బహిరంగ వేలము నోటీసు ప్రచురించడమైనది. సదరు వేలము నోటీసు ప్రకారము ది.23-8-2010న సీల్డు టెండర్లు పిలువబడి బహిరంగ వేలము నిర్వహించబడినది. రాజీవ్ గాంధీ పార్కు నందు ఫుడ్ కోర్టు ఏర్పాటుకు 9 మంది టెండరుదారులు నిర్ణయింపబడిన EMD మొత్తమును చెల్లించి టెండరునందు పాల్గొన్నారు. సదరు బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తము గుడ్‌విల్ ఆఫర్ చేసిన మొదటి ఇద్దరు టెండరుదారుల వివరములు ఈ దిగువ తెలియపర్చడమైనది.

**<u>రాజీవ్ గాంధీ పార్కులో దక్షిణం వైపు గల 45 x 90 చ.అ.ల స్థలము నందు గల నిర్మాణము</u> :**

| Sl. No. | Name of the Tenderer Sarvasri / Smt. | Offset value fixed by the Office Rs. | Amount offered in Tender Rs. | Amount offered in Open auction Rs. | E.M.D. Paid Rs. |
|---|---|---|---|---|---|
| 1 | K. Joshi | 1,00,000/- | 1,11,111/- | 5,95,000/- | 25,000/- |
| 2 | B.C. Konda Reddy | 1,00,000/- | 1,10,000/- | 5,85,000/- | 25,000/- |

రాజీవ్ గాంధీ పార్కు నందు నగరపాలక సంస్థ వారి నిర్మాణములో టెండరుదారుడే అవసరమైన మరమత్తులు, డ్రైనేజీ, కరెంటు, వాటరు సప్లయి మొదలగునవి సొంత ఖర్చులతో ఏర్పాటు చేసుకొనవలెను. ఫుడ్ కోర్టులందు విక్రయించు ఆహార పదార్ధముల రేట్లను నగరపాలక సంస్థ వారు నిర్ణయించెదరు. సదరు ఫుడ్ కోర్టు పనిచేయు వేళలను నగరపాలక సంస్థ వారిచే నిర్ణయింపబడును.

పై తెల్పిన స్టేట్‌మెంట్ ప్రకారము హెచ్చు గుడ్‌విల్ మొత్తము రూ.5,95,000/-లు ఆఫరు చేసిన శ్రీ కె.జోషి గారికి సంవత్సరమునకు నగరపాలక సంస్థ నిర్ణయించిన అద్దె రూ.3,60,000/-లుపై మరియు పై నిబంధనల ప్రకారము స్వాధీనము చేసిన తేది నుండి 3 సంవత్సరముల కాలమునకు రాజీవ్ గాంధీ పార్కు నందు గల నిర్మాణమును లీజుకిచ్చుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (N5-142913 / 2010).

6/39 - కె.బి.ఎన్. కాంప్లెక్స్ ప్రక్కన 1308.6 చ.అ.లలో వున్న డ్వాక్వా బజారు షెడ్డును ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహణ నిమిత్తం శ్రీ వి. రవికుమార్ గారికి వాయువ్య మూలలో గల 36 చ.అ.ల స్థలమును మినహాయించి 1272.6 చ.అ.ల స్థలము లీజుకివ్వబడినది. సదరు 36 చ.అ.ల స్థలము గతములో హైకోర్టు వారి వద్ద పెండింగ్‌లో వుండి ది.11-6-2009 తేదీ వారి ఉత్తర్వుల ప్రకారము నగరపాలక సంస్థ ఆధీనములో కలదు.

ది.28-8-09 తేదీ గల దరఖాస్తు నందు శ్రీ వి.రవి కుమార్ గారు తనకు లీజుకిచ్చిన ఖాళీ స్థలము ముందు భాగములో గల 36 చదరపు అడుగుల ఖాళీ స్థలమును వారికే కేటాయించవలసినదిగాను, వేరొకరికి సదరు స్థలము లీజుకిచ్చిన యెడల తన వ్యాపారమునకు యిబ్బందికరముగా ఉండుననియు, ఆఫీసు వారు నిర్ణయించిన అద్దె చెల్లించగలననియు కోరియున్నారు. అందుపై ది.7-11-2009 తేదీన అప్పటి కమీషనరు గారు తనిఖీ నిర్వహించి శ్రీ వి.రవికుమార్ గారు సదరు స్థలమును పూర్తిగా అభివృద్ధిపరచని కారణమున సదరు మొత్తము స్థలమును ది.15-12-2009 నాటికి అభివృద్ధి పరచవలసినదిగా ఆదేశించియున్నారు.

ప్రస్తుతము శ్రీ వి.రవికుమార్ గారు అప్పటి కమీషనరు గారి ఆదేశముల ప్రకారము సదరు మొత్తము స్థలమును అభివృద్ధిపరచి 4/2010 నుండి క్యాంటీన్ నిర్వహణ చేయుచున్నారు.

ది.12-8-09 తేదీ గల మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వారు వారి రిమార్కుల యందు హైకోర్టు వారు 36 చ.అ. స్థలముపై గల వివాదము క్లియర్ చేసినందున, సదరు స్థలమునకు వెనుక గల ఖాళీ స్థలము 1272.60 చ.అ., శ్రీ వి.రవికుమార్ గారికి యింతకు పూర్వమే లీజుకిచ్చినందునను, సదరు స్థలమునకు గతములో యిచ్చిన రూ.400/-లు అద్దె కన్నా ఎక్కువ చెల్లించుటకు అంగీకరించిన యెడల స్థాయీ సంఘము వారి అనుమతితో సదరు 36 చ.అ.ల స్థలము శ్రీ వి.రవికుమార్ గారికి కేటాయించవచ్చునని మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గారు వారి యొక్క అభిప్రాయములో తెలియచేసినారు.

కావున గతములో ఇచ్చిన 1272.6 చ.అ.ల స్థలము వాయువ్య మూలలో గల 36 చ.అ.ల స్థలమును కలిపి మొత్తము 1308.6 చ.అ.ల స్థలమును చ.అ.నకు రూ.15/-ల చొప్పున నెలసరి అద్దెగా మొత్తము రూ.19,629/-లకు సదరు స్థలమును ది.1-4-2010 నుండి ది.31-3-2013 వరకు 3 సంవత్సరముల కాలమునకు శ్రీ వి.రవికుమార్ గారికి లీజుకు యిచ్చుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N1-31719/05).

7/40 - నగరములో వ్యాపించిన అంటు వ్యాధులు మరియు జ్వరాల తీవ్రత దృష్ట్యా నగరములో పలు ప్రాంతాలలో మెడికల్ క్యాంప్‌లు నిర్వహించటం జరిగినది. మరియు మూడు మెటర్నిటీ సెంటర్ల యందు ల్యాబ్ టెక్నీషియన్స్ ద్వారా జ్వరాలతో బాధపడుచున్న రోగులకు మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించటం జరిగినది. పై పరిస్థితులలో మెడికల్ క్యాంపులకు అవసరమైన మందులు, ల్యాబ్ ఎక్విప్‌మెంట్ మరియు రాపిడ్ టెస్ట్ కిట్స్ అత్యవసరమైనందు వలన మరియు టెండర్లు పిలుచుటకు వ్యవధి లేనందువలన స్థానిక వ్యాపార సంస్థల నుండి కొటేషన్స్ పద్ధతిన ఈ దిగువ విలువ కల్గిన మందులు, ల్యాబ్ ఎక్విప్‌మెంట్ మరియు రాపిడ్ టెస్ట్ కిట్స్ దఫాల వారీగా కొనుగోలు చేయుట జరిగినది.

| ఐటమ్ పేరు | విలువ రూ. | కొనుగోలు చేయబడిన సంస్థ పేరు |
|---|---|---|
| ల్యాబ్ ఎక్విప్‌మెంట్ మరియు రాపిడ్ టెస్ట్ కిట్స్ | 9,42,185/- | వి.ఏ.ఎస్. మెడికల్ అండ్ ఎక్విప్‌మెంట్ డయాగ్నస్టిక్స్ |
| మందులు | 4,99,731/- | నవదీప్ ఫార్మా |
| ఎలిజా టెస్ట్ రీడర్స్ అండ్ కిట్స్ | 4,30,600/- | శ్రీ ఏజెన్సీస్, హైదరాబాద్ |

మెడికల్ క్యాంపుల నిర్వహణ మరియు జ్వరాల తీవ్రత దృష్ట్యా అత్యవసర పరిస్థితులలో పై మెటీరియల్స్‌ను పై సంస్థల ద్వారా కొటేషన్స్ ద్వారా కొనుగోలు చేయుటకుగాను ఆఫీసు వారు తీసికొన్న చర్యను రాటిఫై చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.1-148526/2010).

8/41- విజయవాడ 1వ పట్టణము వర్షా కాలము నందు వరద ముంపునకు గురి కాకుండా చూచుటకుగాను బాబు రాజేంద్ర ప్రసాద్ రోడ్డు నందు జెండా చెట్టు వద్ద నుండి కృష్ణా ప్రధాన కాలువ వరకు 2.0 x 1.5 మీ|| డ్రైను నిర్మించుటకు (రూ.185.00 లక్షలు) మరియు గాంధీ కొండ వద్ద రైల్వే ట్రాకు క్రింద వున్న డ్రైన్‌కు ప్రత్యేక మరమ్మత్తులు జరుపుటకుగాను (రూ.115.00 లక్షలు) మొత్తము రూ.3.00 కోట్లు కౌన్సిలు తీర్మానము నెం.343, తేది.5-02-2010 లో ఆమోదించబడినది. ఈ పనులు చేపట్టుటకుగాను టెండర్లు పిలవడమైనవి. బాబు రాజేంద్ర ప్రసాద్ రోడ్డు నందు జెండా చెట్టు వద్ద నుండి కృష్ణా ప్రధాన కాలువ వరకు 2.0 x 1.5 మీ|| డ్రైను నిర్మించుటకు గాను చైతన్య కన్‌స్ట్రక్షన్స్, విశాఖపట్టణం, వారికి వర్క్ ఆర్డరు ఇవ్వడమైనది. సదరు కాంట్రాక్టరు పని ప్రారంభించుటకై స్థలము అప్పగించమని కోరియున్నారు.

సదరు డ్రైన్ నిర్మాణము బాబు రాజేంద్ర ప్రసాద్ రోడ్డు నందు, తూర్పు భాగమున విద్యుత్ లైన్లు మరియు యు.జి.డి. పైపు లైన్లు వుండుట వలన పడమర భాగమున చేపట్టవలెను. ఇందు కొరకు రోడ్డుకు తూర్పున వున్న 300 మి.మీ. మరియు 100 మి.మీ. మంచి నీటి పైపు లైన్లను మార్చవలెను. ఈ పైపు లైన్లు పురాతనమైనందు వల్ల తిరిగి ఉపయోగించుటకు వీలుకాదు. కనుక జెండా చెట్టు వద్ద నుండి గాంధీజీ హైస్కూల్ వరకు 355మి.మీ మరియు గాంధీజీ హైస్కూల్ నుండి కృష్ణా ప్రధాన కాలువ వరకు 160మి.మీ హెచ్.డి.పి.ఇ. పైపు లైన్లు వేయుటకు ప్రతిపాదించటమైనది.

కెనాల్ రోడ్డులోని ఫ్లైఓవర్ క్రింద వున్నటువంటి 350 మి.మీ., 500 మి.మీ., 900 మి.మీ., మరియు 1000 మి.మీ. మంచినీటి పైపు లైన్లను, నిర్మాణము చేయవలసిన డ్రైను క్రాస్ చేయవలసి వున్నది. ఈ మంచినీటి పైపు లైన్లు మరియు డ్రైను ఒకే మట్టములో వున్నందు వలన మంచినీటి పైపు లైన్లను డ్రైను పైకి గాని క్రిందకు గాని మార్చవలసి వున్నది.

పై కారణముల చేత జెండా చెట్టు వద్ద నుండి గాంధీజీ హైస్కూల్ వరకు 355 మి.మీ మరియు గాంధీజీ హైస్కూల్ నుండి కృష్ణా ప్రధాన కాలువ వరకు 160 మి.మీ హెచ్.డి.పి.ఇ. పైపు లైన్లు వేయుటకు రూ.40.00 లక్షలతో అంచనా తయారు చేయడమైనది. ఈ అంచనాలోని రూ.33.23 లక్షలను, రూ.185.00 లక్షలతో ఆమోదించబడిన డ్రైన్ అంచనా నందలి క్రమ సంఖ్యలు 17, 20, 21, 27 మరియు 29 ల వద్దగల క్రాస్ డ్రైనేజ్ పనులు, ఫ్లైఓవర్ క్రాసింగ్‌లు, పెరిగిన ధరల

వ్యత్యాసము మొదలగు పనులకై కేటాయించిన మొత్తము విలువ (రూ.33.23 లక్షలు) నుండి భరించవచ్చును. మిగిలిన రూ.6.77 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి భరించవలసి వున్నది.

ఈ దిగువన పేర్కొనబడిన అంశములకు స్థాయీ సంఘము వారి ఆమోదము తెలుప వలసియున్నది.

1. జెండా చెట్టు వద్ద నుండి గాంధీజీ హైస్కూల్ వరకు 355 మి.మీ మరియు గాంధీజీ హైస్కూల్ నుండి కృష్ణా ప్రధాన కాలువ వరకు 160 మి.మీ హెచ్.డి.పి.ఇ. పైపు లైన్లు వేయుటకు రూ.40.00 లక్షలతో తయారు చేయబడిన అంచనా ఆమోదము తెలుపుట.
2. డ్రైన్ అంచనా యందు కేటాయించబడిన రూ.33.23 లక్షలకు అదనముగా కావలసిన రూ.6.77 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి భరించుటకు ఆమోదము తెలుపుట.

పై విషయములు ఆమోదించుట కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.
(Rc.E6-117576/2010)

9/42 - విజయవాడ నగరపాలక సంస్థ వారి ఇందిరా గాంధీ నగరపాలక సంస్థ వారి స్టేడియం నందలి వివిధ క్రీడా సంఘముల వారికి 2001వ సంవత్సరములో వారి క్రీడాభివృద్ధి కార్యక్రమముల కొరకు రూములు కేటాయించడం జరిగినది. అప్పటి నుండి ఎటువంటి ఫీజులు వసూలు చేయడం లేదు. ప్రస్తుతం స్టేడియం నిర్వహణ అవసరాల దృష్ట్యా మరియు ఆర్థిక భారమును పరిగణనలోనికి తీసుకొని వారికి కేటాయించిన రూములకు నెలవారీ యూజర్ ఫీజు రూ.500/-ల చొప్పున ది.01-01-2011 నుండి ది.31-12-2011 వరకు అనగా ఒక సంవత్సరము కాలమునకుగాను ప్రతి క్రీడా సంఘమునకు ఒక్కింటికి యూజర్ ఫీజు మొత్తము రూ.6,000/-లు ఒకేసారి నగరపాలక సంస్థ వారికి ది.31-01-2011 లోపున చెల్లించవలసినదిగా అన్ని క్రీడా సంఘముల యొక్క సెక్రటరీలకు తెలుపుచూ మరియు రూముల కేటాయింపుపై వ్రాసిన నియమ నిబంధనలను అమలుపరచవలసినదిగా తెలుపుచూ స్థాయీ సంఘము వారికి వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.డి.యస్.15791/2001).

10/43- విజయవాడ నగరములో ప్రభలుతున్న అంటు వ్యాధులు మరియు జ్వరాల దృష్ట్యాను మరియు నగరపాలక సంస్థలో బయాలజిస్టు పోస్టు చాలా కాలము నుండి ఖాళీగా వున్నదనియూ, బయాలజిస్టు పోస్టు నియామకమునకు ఆలస్యము అవుచున్న దృష్ట్యాను నగరములో దోమల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకొనుటకు బయాలజిస్టు పోస్టు అత్యంత ముఖ్యమైనందు వలన అనుభవము కలిగిన మరియు రిటైర్ అయిన బయాలజిస్టుల నుండి అర్జీలు కోరటమైనది. వచ్చిన అర్జీలలో శ్రీ పి.వి.రామారావు, రిటైర్డు డిస్ట్రిక్టు మలేరియా ఆఫీసరు గారిని కాంట్రాక్టు పద్ధతిలో నెలకు ప్రభుత్వం వారి జి.ఓ. ప్రకారం పెన్షన్ - Last Pay or Rs.25,000/-లలో whichever is higher ఫిక్స్‌డ్ రెమ్యూనరేషన్ చెల్లించు ప్రాతిపదికన 89 రోజులపాటు నియమించుకొనుటకు తీసుకోబడిన ఆఫీసు వారి చర్యను రాటిఫై చేయవలసినదిగాను మరియు అందుకు అగు వ్యయం రూ.75,000/-లను మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.1-103533/2010).

11/44- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వస్త్రలత షాపింగ్ కాంప్లెక్సులోని 251 షాపుల లీజు కాల పరిమితి ది.30-9-2008తో ముగిసిన తదుపరి షాపుల లీజు పెంపుదల మరియు 33 1/3% అద్దె పెంపుదల చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి అనుమతికి సమర్పించడమైనది. దానిపై స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.208, తేది: 12-9-2008 నందు 231 షాపులకు, స్థాయీ సంఘము

వారి తీర్మానము నెం.303, తేది: 21-11-2008 నందు 20 షాపులకు 3 సంవత్సరముల లీజు కాలము పొడిగించుచూ, అద్దె 33 1/3% పెంపుదల చేయుచూ తీర్మానించియున్నారు.

సదరు తీర్మానముల ప్రకారము 251 మంది లీజుదారులకు లీజు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేయబడినవి. తదుపరి క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ వారు పెంచిన అద్దెలు చెల్లించుటకు 2 నెలల గడువు ఇవ్వవలసినదిగాను, అక్టోబరు, నవంబరు నెలలకు పెంచిన అద్దెలు డిసెంబరు నుండి చెల్లించగలమని కోరియున్నారు. తదుపరి సదరు అసోసియేషన్ వారు హైకోర్టు నందు W.P. No.28750/2008 దావా వేసియున్నారు. ది.30-12-2008 తేదీ గల హైకోర్టు వారి ఆదేశములందు పిటీషన్‌దారులను ఆ తేదీన అనగా ది.30-12-2008 నాటికి గల అద్దెలను చెల్లించవలసినదిగా ఆదేశించియున్నారు.

అప్పటి నుండి పెంచిన అద్దెలను 251 మంది వస్త్రలత లీజుదారులు చెల్లించుట లేదు. గతములో కూడా 2005 నుండి 2008 వరకు గల 3 సంవత్సరముల కాలమునకు పెంచిన అద్దెలపై క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ వారు W.P.No.4578/2006 నందు దావా వేసినప్పటికినీ ది.23-4-2009న కోర్టు వారు సదరు W.P. ను డిస్‌మిస్ చేసియున్నారు. అసోసియేషన్ వారు మరలా 2008 నుండి 2011 వరకు పెంచిన అద్దెలను చెల్లించకుండా కోర్టుకు వెళ్ళియున్నారు. కోర్టు వారు పిటీషన్‌దారులను ది.30-12-2008 తేదీన గల అద్దెలను చెల్లించవలసినదిగా ఆదేశించినప్పటికినీ వారు పెంచిన అద్దెలు ఇప్పటి వరకు చెల్లించియుండలేదు. హైదరాబాదులోని మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వారి రిమార్కుల ప్రకారము లీజుదారులందరికీ పెంచిన అద్దెలను చెల్లించవలసినదిగా నోటీసులు జారీ చేయవలసినదిగా తెలియచేసినారు. 2008 నుండి 2011 వరకు లీజుకాలము పొడిగించి, 33 1/3% పెంచిన అద్దెలను చెల్లించవలసినదిగా లీజుదారులకు నోటీసులు జారీ చేసినప్పటికినీ లీజుదారులు సదరు నోటీసులు తీసుకొనుటకు నిరాకరించుచూ, పెంచిన అద్దెలను చెల్లించుటలేదు.

కావున స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.208, ది.12-9-2008 మరియు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.303, తేది: 21-11-2008ల ప్రకారము వస్త్రలత షాపింగ్ కాంప్లెక్సులోని 251 మంది లీజుదారుల నుండి 01-10-2008 నుండి 30-09-2010 వరకు గల లీజు కాలమునకు పెంచిన అద్దెలను వసూలు చేయుటకుగాను మరల స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్.5-55750 / 2005).

12/45- విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.195, తేది: 13-8-2010 ప్రకారముగా డా. వై.యస్.ఆర్. అభయ హస్తం పించను మరియు భీమా పథకము నందలి సభ్యుల వివరములు కంప్యూటర్ నందు ఎప్పటికప్పుడు నమోదు చేయుటకు "బరాహ" (సాఫ్ట్‌వేర్) తెలుగు లిపి తెలిసిన శ్రీ పి.సతీష్ పని కాలము ది.27-10-10వ తేదీతో ముగిసినందున వారి సేవలు (అనగా ప్రతి నెల మంజూరు అగుచున్న పించను మొత్తము బ్యాంకు వారికి పంపుటలోను, ఉపకార వేతనములకు అర్హులైన వారి పేర్లు నమోదు చేయుటలోను, చనిపోయిన వారి డేటా నమోదు చేయుటలోను) జనశ్రీ భీమా యోజన మరియు లింకేజి గ్రూపుల వివరములను ఆన్‌లైన్ నందు ఎంట్రీ చేయుటకు అవసరమైనందున శ్రీ పి.సతీష్ పని కాలము ది.28-10-2010 తేదీ మినహాయించి ది.29-10-2010 నుండి 28-9-2011 వరకు 11 నెలల కాలము పొడిగించుటకుగాను మరియు ప్రస్తుతము చెల్లించుచున్న వేతనము ఒక నెలకు రూ.8000/-ల చొప్పున నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు ఆమోదము కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.No.U4-135259 / 2009).

13/46- శ్రీమతి పి. కోమలాదేవి, రిటైర్డు కండక్టర్స్ గుండె చికిత్స నిమిత్తము ది.14-03-2010 నుండి ది.09-08-2010 వరకు మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, తాడేపల్లి నందు అయిన వైద్య ఖర్చులను సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారి లేఖ నెం. ఆర్.సి.G6/10, Dt.12-10-2010 నందు రూ.9,498/-లుగా నిర్ణయించినారు.

పై వైద్య ఖర్చులను శ్రీమతి పి. కోమలాదేవి, రిటైర్డు కండక్టర్స్ గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-113375 / 2010).

14/47- శ్రీ పి. రాముడు, మజ్దూరు ది.17-07-2010న గల అర్జీ నందు తాను LEFT COMMUNUTED MIDDLE 3RD TIBIA FRACTURE ట్రీట్‌మెంటు నిమిత్తము యం.వి.యస్. యాక్సిడెంట్ హాస్పిటల్, పుష్పా హోటల్ దగ్గర, విజయవాడ నందు ఇన్‌పేషెంటుగా ది.26-03-2009 నుండి ది.01-04-2010 వరకు హాస్పిటల్ నందు ట్రీట్‌మెంట్ చేయించుకొనినందున సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.49,620/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరెక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి పంపగా, డైరక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు వారి యొక్క లేఖ నెం.L.Dis.No.34026(1)/MA-D/10, dt.25-9-2010 నందు శ్రీ పి.రాముడు, మజ్దూరుకు మెడికల్ ఖర్చుల క్రింద నగరపాలక సంస్థ రూ.23,670/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు-1972 రీడ్‌విత్ జి.ఓ.యం.యస్. నెం.74, హెచ్.యం. & ఎఫ్.డబ్ల్యూ. (కె1) డిపార్టుమెంట్, ది.15-03-2005; జి.ఓ.యం.యస్. నెం.180, హెచ్.యం. & ఎఫ్.డబ్ల్యూ. (కె1) డిపార్టుమెంట్, ది.11-05-2006; జి.ఓ.యం.యస్. నెం.105, హెచ్.యం. & ఎఫ్.డబ్ల్యూ. (కె1) డిపార్టుమెంట్, ది.09-04-2007; జి.ఓ.యం.యస్. నెం.397, హెచ్.యం. & ఎఫ్.డబ్ల్యూ. (కె1) డిపార్టుమెంట్, ది.14-11-2008ల ననుసరించి సిఫార్సు చేసినారు.

డైరెక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.23,670/-లను (ఇరవై మూడు వేల ఆరు వందల డెబ్బది రూపాయలు మాత్రమే) మెడికల్ రియింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ పి. రాముడు, మజ్దూరు, నగరపాలక సంస్థ గారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C4-138491 / 2010).

15/48- శ్రీమతి జె.భారతి, చనిపోయిన శానిటరీ ఇన్స్పెక్టరు శ్రీ జె.మోహన్ గారి భార్య హృద్రోగం వలన ది.26-6-2010 నుండి 28-6-2010 వరకు డాక్టరు రమేష్ కార్డియాక్ మరియూ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లిమిటెడ్, విజయవాడ నందు చికిత్స పొందియున్నాననియూ, సదరు చికిత్స నిమిత్తం రూ.15,330/-లు ఖర్చు అయినందున సదరు ఖర్చు మొత్తము రియింబర్సుమెంటు ఇప్పించవలసినదిగా కోరియున్న దరిమిలా సంబంధిత మెడికల్ బిల్సు సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ విజయవాడ వారికి పంపగా వారు స్క్రూటినీ అనంతరము రూ.13,797/-లు నికరముగా అనుమతించబడిన మొత్తముగా నిర్ణయించి లేఖ నెం.ఆర్.సి.నెం.2167/జి6/10, ది.4-10-2010లో తెలియజేసినారు.

కావున సదరు నికరముగా అనుమతించబడిన మొత్తము రు.13,797/-లు శ్రీమతి జె.భారతికి మెడికల్ రియింబర్సుమెంటు నిమిత్తము మంజూరు చేయు విషయమై స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.3-136206/10).

16/49- శ్రీ జి. హనుమంతరావు, రిటైర్డు వాచ్‌మెన్ వారికి ఎడమ కాలి ఆపరేషను నిమిత్తము ది.17-6-2010 నుండి ది.30-06-2010 వరకు యం.వి.యస్. యాక్సిడెంట్ హాస్పిటల్, విజయవాడ నందు అయిన వైద్య ఖర్చులను డైరెక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారి లేఖ నెం.యల్.డిస్. నెం.37500(1)MA-E/10, Dt.18-10-2010 నందు రూ.44,309/-లుగా నిర్ణయించినారు.

పై వైద్య ఖర్చులను శ్రీ జి. హనుమంతరావు, రిటైర్డు వాచ్‌మెన్ గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.సి11-142718 / 2010).

17/50- శ్రీ ఎస్.గంగాధర శర్మ, రిటైర్డు కాంపౌండరు గుండె బైపాస్ సర్జరీ అనంతర చికిత్స నిమిత్తం ది.9-3-2010 నుండి 6-7-2010 మధ్య కాలములో డాక్టర్ రమేష్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లిమిటెడ్ నందు ట్రీట్‌మెంట్ పొందుట వలన రూ.11,083/-లు ఖర్చు అయినదనియూ, సదరు మొత్తము రియింబర్సుమెంటు యిప్పించవలసినదిగా కోరియున్న దరిమిలా సంబంధిత మెడికల్ బిల్లు స్క్రూటినీ నిమిత్తం గవర్నమెంటు జనరల్ హాస్పిటల్ విజయవాడ వారికి పంపగా స్క్రూటినీ అనంతరము రూ.9,761/-లు నికరముగా అనుమతించబడిన మొత్తముగా నిర్ణయించినారు (లేఖ నెం.2643/జి6/10, ది.11-10-2010)

కావున సదరు నిఖరముగా అనుమతించబడిన మొత్తము రూ.9,761/-లు శ్రీ ఎస్.గంగాధర శర్మ, రిటైర్డు కాంపౌండరుకు మంజూరు చేయు విషయమై స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.3-143612/10).

18/51- సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్ వారి తేది: 18-10-2010న గల లేఖను చదవడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ యందు ఎలక్ట్రీషియన్‌గా పనిచేయుచున్న శ్రీ పి.రాంబాబు, కోడ్ నెం.3977 వారు ప్రవీణ్ కార్డియాక్ సెంటరు, విజయవాడ నందు ECGSR, LVH & ECHO showed Mild L.V.Systolic dystunction, CM centric నకుగాను ది: 16-04-2010 నుండి ది: 21-04-2010 వరకు ట్రీట్‌మెంట్ తీసుకొనియున్నాననియూ, అందుకుగాను రూ.22,480/-లు ఖర్చు అయిన కారణంగా సంబంధిత బిల్లులు జత చేయుచూ తనకు సదరు మెడికల్ బిల్లులు రిఎంబర్స్‌మెంటు ఇవ్వవలసినదిగా కోరుచూ అర్జీ దాఖలు చేసినారు.

అందుపై గవర్నమెంటు వారి ఉత్తర్వుల ప్రకారము సదరు బిల్లులను సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పరిశీలనార్థము పంపగా సదరు హాస్పిటల్ సూపరింటెండెంటు గారు వారి లేఖ L.Dis.1780/G6/10, Dt.18-10-2010 నందు రూ.11,527/- (పదకొండు వేల ఐదు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) మంజూరు చేసినారు.

కావున సదరు మొత్తము రూ.11,527/- లను శ్రీ పి.రాంబాబు, ఎలక్ట్రీషియన్‌కు చెల్లించుటకుగాను అనుమతించవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి5-121268/10).

19/52- శ్రీ జె. నానారావు, వాచ్‌మెన్ ది.12-1-2010న మరణించినారు. వారి రివైజుడు కుటుంబ పింఛను వారి భార్య శ్రీమతి జె. సుశీలకి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.సి. నెం.2704/930/MC/2010-11, తేది: 25-10-2010 నందు ఈ దిగువ తెల్పిన రివైజుడు పింఛను లాభములను సిఫార్సు చేసినారు:

1. రివైజుడు పింఛను రూ.7,317/-లు పింఛనుదారుడు మరణించిన తేది నుండి లేదా 1-2-2010 నుండి ది.24-7-2014 వరకు ఆ తదుపరి 25-7-2014 నుండి రూ.4,458/-లు చొప్పున చెల్లించవలయును.

మరియు

2. కమ్యూటెడ్ వాల్యూ రూ.1,42,969/-లు ఒకే మొత్తముగాను,
3. కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుడు చెల్లించిన తేదీ నుండిగానీ, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండిగానీ, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.7,317/-ల నుండి రూ.2,927/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.4,390/-లు చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పింఛను లాభములను శ్రీజె. నానారావు, రిటైర్డు అండ్ చనిపోయిన వాచ్‌మెన్ వారి భార్య శ్రీమతి జె. సుశీలకి మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి.11-145780 / 2010)

20/53- శ్రీమతి బి. నాగమణి, రిటైర్డు సీనియర్ అసిస్టెంట్ వారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.సి. నెం.2504/1130/MC/2010-11, తేది: 20-10-2010 నందు ఈ దిగువ తెల్పిన రివైజుడు పింఛను లాభములను సిఫార్సు చేసినారు:

1. రివైజుడు పింఛను రూ.10,340/-లు చొప్పున ది.1-2-2010 నుండి

మరియు

2. కమ్యూటెడ్ వాల్యూ రూ.1,91,964/-లు ఒకే మొత్తముగాను,
3. కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుడు చెల్లించిన తేదీ నుండిగానీ, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండిగానీ, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.10,340/-ల నుండి రూ.4,136/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.6,204/-లు చెల్లించబడును.

కావున సదరు రివైజ్డు పింఛను లాభములను శ్రీమతి బి.నాగమణి, రిటైర్డు సీనియర్ అసిస్టెంట్ వారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి.11-150069 / 2010)

21/54- శ్రీ జె. రామమోహన రావు, జూనియర్ అసిస్టెంటుగా ది.31-5-2010న రిటైర్ అయినారు. వారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.సి. నెం.2853/MC/1132/2010-11, తేది: 19-10-2010 నందు ఈ దిగువ తెల్పిన కమ్యూటేషన్ పింఛను లాభములను సిఫార్సు చేసినారు:

1. కమ్యూటెడ్ వాల్యూ రూ.4,50,628/-లు ఒకే మొత్తముగాను,
2. కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ, లేదా కమ్యూడెట్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.11,215/-లు నుండి నెలకు రూ.4,486/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.6,729/-లు చెల్లించబడును.

కావున పైన వివరించిన పింఛను లాభములు శ్రీ జె. రామమోహన రావు, రిటైర్డు జూనియర్ అసిస్టెంటు వారికి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతున్న ఆఫీసు ప్రస్తావన చదవడమైనది. (ఆర్.సి.సి.11-134569 / 2010)

22/55- శ్రీ టి. మల్లిఖార్జున రావు, రిటైర్డు వాచ్‌మెన్ వారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.సి.నెం.2838/1121/MC/2010-11, తేది:18-10-2010 నందు ఈ దిగువ తెల్పిన కమ్యూటేషన్ పింఛను లాభములను సిఫార్సు చేసినారు:

1. కమ్యూటెడ్ వాల్యూ రూ.1,54,867/-లు ఒకే మొత్తముగాను,
2. కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ, లేదా కమ్యూడెట్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.3,939/-లు నుండి నెలకు రూ.1,575/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.2,364/-లు చెల్లించబడును.

కావున పైన వివరించిన పింఛను లాభములను శ్రీ టి. మల్లిఖార్జున రావు, రిటైర్డు వాచ్‌మెన్ వారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి.11-113726 / 2010)

23/56- శ్రీ జె. సాంబశివ రావు, రిటైర్డు బిల్లు కలెక్టరు వారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.సి. నెం.2863/MC/1319/2010-11, తేది:28-10-2010 నందు ఈ దిగువ తెల్పిన కమ్యూటేషన్ పింఛను లాభములను సిఫార్సు చేసినారు:

1. కమ్యూటెడ్ వాల్యూ రూ.3,93,370/-లు ఒకే మొత్తముగాను,
2. కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ, లేదా కమ్యూడెట్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.9,790/-లు నుండి నెలకు రూ.3,916/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.5,874/-లు చెల్లించబడును.

కావున పైన వివరించిన పింఛను లాభములను శ్రీ జె. సాంబశివ రావు, రిటైర్డు బిల్లు కలెక్టరు వారికి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతున్న ఆఫీసు ప్రస్థావన చదవడమైనది. (ఆర్.సి.సి.11-154947 / 2010)

24/57- శ్రీ వై. ఏసు, వాచ్‌మెన్ ది.30-6-2010న పదవీ విరమణ చేసినారు. వారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.సి.నెం.2871 / 858 / MC / 2010-11, తేది: 22-9-2010 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. పదవీ విరమణ పింఛను రూ.7,430/-లు చొప్పున ది.1-7-2010 నుండి,
2. పదవీ విరమణ పారితోషికము రూ.2,85,071/-
3. కుటుంబ పింఛను రూ.7,430/-లు పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సం.ముల వరకు లేదా ది.30-6-2015 వరకు ఆ తదుపరి ది.1-7-2015 నుండి రూ.4,458/-లు చొప్పున చెల్లించవలయును.

కావున సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ వై.ఏసు, రిటైర్డు వాచ్‌మెన్‌కి మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి11-141238 / 2010)

25/58- శ్రీ ఆర్. సాయిబాబు, రోడ్డు గ్యాంగ్ మజ్దూరు ది.30-6-2010న పదవీ విరమణ చేసినారు. వారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.సి.నెం.2828/1133/MC/2010-11, తేది: 20-10-2010 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. పదవీ విరమణ పింఛను రూ.7,430/-లు చొప్పున ది.1-7-2010 నుండి,
2. పదవీ విరమణ పారితోషికము రూ.2,85,071/-
3. కుటుంబ పింఛను రూ.7,430/-లు పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సం.ముల వరకు లేదా ది.30-6-2015 వరకు ఆ తదుపరి ది.1-7-2015 నుండి రూ.4,458/-లు చొప్పున చెల్లించవలయును.

కావున సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ ఆర్. సాయిబాబు, రిటైర్డు ఆర్.జి.యం. కి మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి11-149953 / 2010)

26/59- జిల్లా ఆడిట్ ఆఫీసరు, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.సి.నెం.2826/యం.సి./886/2010-11, తేది: 1-10-2010 ననుసరించి శ్రీ పి.సి.హెచ్. పుల్లారెడ్డి, ది.28-2-2010న రిటైరైన శానిటరీ ఇన్‌స్పెక్టరు వారికి కమ్యూటేషన్ పింఛను లాభములు ఈ క్రింది విధముగా మంజూరు చేయడమైనది:

1. కమ్యూటెడ్ వాల్యూ రూ.2,88,900/-లు ఒకే మొత్తముగాను,
2. కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ, లేదా కమ్యూడెట్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.7,190/-లు నుండి నెలకు రూ.2,876/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.4,314/-లు చెల్లించబడును.

కావున పైన వివరించిన పింఛను లాభములు శ్రీ పి.సి.హెచ్. పుల్లారెడ్డి, రిటైర్డు శానిటరీ ఇన్స్పెక్టరు వారికి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.3-109473 / 2010)

27/60- జిల్లా ఆడిట్ ఆఫీసరు, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.సి.నెం.2785/యం.సి./1076/2010-11, తేది: 25-10-2010 ననుసరించి శ్రీమతి కొప్పుల వెంకట సుబ్బమ్మ ది.30-6-2009న రిటైరైన పి.హెచ్. వర్కరు వారికి కమ్యూటేషన్ పింఛను లాభములు ఈ క్రింది విధముగా మంజూరు చేయడమైనది:

1. కమ్యూటెడ్ వాల్యూ రూ.1,51,153/-లు ఒకే మొత్తముగాను,
2. కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ, లేదా కమ్యూడెట్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.3,212/-లు నుండి నెలకు రూ.1,284/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.1,928/-లు చెల్లించబడును.

కావున పైన వివరించిన పింఛను లాభములు శ్రీమతి కొప్పుల వెంకట సుబ్బమ్మ, రిటైర్డు పి.హెచ్. వర్కరు వారికి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.3-147927 / 2009)

28/61- జిల్లా ఆడిట్ ఆఫీసరు, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.సి.నెం.2817/యం.సి./1074/2010-11, తేది: 25-10-2010 ననుసరించి శ్రీ కర్నాటి రాములు, ది.30-6-2009న రిటైరైన పి.హెచ్. వర్కరు వారికి కమ్యూటేషన్ పింఛను లాభములు ఈ క్రింది విధముగా మంజూరు చేయడమైనది:

1. కమ్యూటెడ్ వాల్యూ రూ.1,78,228/-లు ఒకే మొత్తముగాను,
2. కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ, లేదా కమ్యూడెట్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.3,785/-లు నుండి నెలకు రూ.1,514/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.2,271/-లు చెల్లించబడును.

కావున పైన వివరించిన పింఛను లాభములు శ్రీ కర్నాటి రాములు, రిటైర్డు పి.హెచ్. వర్కరు వారికి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.3-124389 / 2009)

29/62- జిల్లా ఆడిట్ ఆఫీసరు, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.సి.నెం.2729/ఎం.సి./138/2010-11, తేది:18-5-2010 ననుసరించి శ్రీమతి మాడుగుల రమణమ్మ ది.30-9-2009న రిటైరైన పి.హెచ్.వర్కరు వారికి కమ్యుటేషన్ పింఛను లాభములు ఈ క్రింది విధముగా మంజూరు చేయడమైనది :

1. కమ్యూటెడ్ వాల్యూ రూ.2,00,079/-లు ఒకే మొత్తముగాను,
2. కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ, లేదా కమ్యూడెట్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.3,985/-లు నుండి నెలకు రూ.1,594/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.2,391/-లు చెల్లించబడును.

కావున పైన వివరించిన పింఛను లాభములు శ్రీమతి మాడుగుల రమణమ్మ, రిటైర్డు పి.హెచ్.వర్కరు వారికి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.3-136369 / 2009)

30/63- శ్రీ నోమి సింహాచలం, 29వ డివిజన్ పి.హెచ్. వర్కరుగా పనిచేస్తూ ది.10-01-2006న చనిపోయినందున అతని భార్య శ్రీమతి నోమి దుర్గకు జిల్లా ఆడిట్ అధికారి వారి లేఖ నెం.2859/యం.సి./682/2010-11, ది.23-8-2010 నందు కుటుంబ పింఛను లాభములు ఈ క్రింది విధముగా నిర్ణయించినారు:

1. మరణ పారితోషికము రూ.85,563/-లు,
2. ఎన్‌హాన్స్‌డ్ కుటుంబ పింఛను ది.11-01-2006 నుండి ది.10-01-2013 వరకు నెలకు రూ.3,423/-లు చొప్పున చెల్లించబడును.
3. నార్మల్ ఫ్యామిలీ పింఛను ది.11-01-2013 నుండి మరణించు వరకు నెలకు రూ.2054/-లు చొప్పున చెల్లించబడును.

పై విధముగా కుటుంబ పింఛను లాభములు శ్రీమతి నోమి దుర్గకు మంజూరు చేయు విషయమై స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్.3-120932 / 2010)

31/64- శ్రీ కొవ్వోజు నూకరాజు చనిపోయిన పి.హెచ్. వర్కరు యొక్క భార్య శ్రీమతి కొవ్వోజు రాములమ్మకు జిల్లా ఆడిట్ అధికారి వారి లేఖ నెం.2870/యం.సి./853/2010-11, ది.13-09-2010నందు కుటుంబ పింఛను లాభములు యీ క్రింది విధముగా నిర్ణయించినారు.

1. మరణ పారితోషికము రూ.1,03,390/-లు,
2. కుటుంబ పింఛను ది.4-04-2009 నుండి ది.03-04-2016 వరకు నెలకు రూ.3,693/-లు, ఆ తదుపరి ది.4-04-2016 నుండి చనిపోవు వరకు నెలకు రూ.2,216/-లు చొప్పున చెల్లించబడును.

కావున పై విధముగా కుటుంబ పింఛను లాభములు శ్రీమతి కొవ్వోజు రాములమ్మకు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్.3-116414 / 2009)

32/65- శ్రీ కఠారి గాంధీ, ది.30-6-2010న రిటైరైన పి.హెచ్. వర్కరు వారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.సి.నెం.2884 / ఎం.సి./ 1257 / 2010-11, తేది: 28-10-2010 నందు ఈ దిగువ తెల్పిన పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. ది.1-7-2010 నుండి పింఛను రూ.6,635/-లు చొప్పున నెల ఒక్కింటికి,
2. పదవీ విరమణ పారితోషికము రూ.2,54,562/-
3. కుటుంబ పింఛను రూ.6,635/-లు పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సం.ముల వరకు లేదా ది.30-6-2015 వరకు ఆ తదుపరి రూ.3,981/-లు చొప్పున చెల్లించవలయును.

కావున సదరు పింఛను లాభములను శ్రీ కఠారి గాంధీ, రిటైర్డు పి.హెచ్. వర్కరు వారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్.3-148008 / 2010)

33/66- శ్రీ ఇల్లపు నూకరాజు, చనిపోయిన పి.హెచ్. వర్కరు యొక్క కుమారుడు 1) ఇల్లపు దుర్గారావు, 2) ఇల్లపు శ్రీనివాస రావులకు ఒక్కొక్కరికి రూ.67,402/-లు చొప్పున మరణ పారితోషికమును జిల్లా ఆడిట్ అధికారి వారి లేఖ నెంబరు: 2860/యం.సి/699/2010-11, ది.19-8-2010 నందు నిర్ణయించినారు.

కావున పైన తెల్పిన విధముగా 1) శ్రీ ఇల్లపు దుర్గారావు, 2) శ్రీ ఇల్లపు శ్రీనివాస రావులకు వారి తండ్రి శ్రీ ఇల్లపు నూకరాజు యొక్క మరణ పారితోషికము మంజూరు చేయు విషయమై స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.3-134108/10).

34/67- శ్రీమతి చెన్నా ఆదిలక్ష్మి, చనిపోయిన పి.హెచ్. వర్కరు యొక్క కుమారుడు 1) శ్రీ చెన్నా రామక్రిష్ణ 2) చెన్నా హరిబాబులకు ఒక్కొక్కరికి రూ.44,100/-లు మరణ పారితోషికమును జిల్లా ఆడిట్ అధికారి వారి లేఖ నెంబరు: ఎస్.ఏ.2689/యం.సి/852/2010-11, ది.13-9-2010 నందు నిర్ణయించినారు.

కావున సదరు మరణ పారితోషికము 1) శ్రీ చెన్నా రామకృష్ణ, 2) చెన్నా హరిబాబులకు మంజూరు చేయు విషయమై స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.3-161812 / 09).

35/68- విజయవాడ నగరములోని ప్రజలకు మరియు చేపల విక్రయదారులకు సౌకర్యముగా ఉండుటకు ఈ క్రింది 5 ప్రదేశములలో రిటైల్ చేపల మార్కెట్టులు నిర్మించుటకు నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు వారు రూ.412.70 లక్షలు మంజూరు చేయడమైనది.

| వరుస నెం. | చేపల మార్కెట్టును నిర్మించు ప్రదేశములు | అంచనా వ్యయము రూ.లక్షలలో |
|---|---|---|
| 1 | జక్కంపూడి, సర్కిల్ - 1 | 82.54 |
| 2 | ప్రకాష్ నగర్, సర్కిల్ - 2 | 82.54 |
| 3 | వాంబేకాలనీ, సర్కిల్ - 2 | 82.54 |
| 4 | కొత్త రాజరాజేశ్వరీ పేట, సర్కిల్ - 2 | 82.54 |
| 5 | మహంతీ మార్కెట్టు, సర్కిల్ - 3 | 82.54 |
| **మొత్తము** | | 412.70 |

అంచనా వ్యయములో నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంటు బోర్డు వారు తమ సంస్థ ఆర్థిక సహాయము క్రింద మొత్తము అంచనా విలువ రూ.412.70 లక్షలలో 90% అనగా రూ.371.43 లక్షలు గ్రాంటుగా మంజూరు చేసియున్నారు. ఇంకనూ అవసరమగు 10% అంచనా వ్యయము అనగా రూ.41.27 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ భరించవలసియున్నందున పై ప్రదేశములలో చేపల మార్కెట్‌లు నిర్మించుటకును మరియు విజయవాడ నగరపాలక సంస్థ వాటాగా వెచ్చించవలసిన 10% నిధులు అనగా రూ.41.27 లక్షలను జనరల్ ఫండ్స్ నుండి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఇ11-112376/2010).

36/69- విజయవాడ నగరపాలక సంస్థలో నిర్వహించబడుచున్న రాజీవ్ నగర్ హెల్త్ సెంటరు నందు ముగ్గురు మెడికల్ ఆఫీసర్లను నెలకు ఒక్కింటికి రూ.20,000/-లు చెల్లింపు పైననూ మరియు కొత్తపేట మెటర్నిటీ హాస్పిటల్ నందు ఒక మెడికల్ ఆఫీసరును నెలకు రూ.10,000/-లు గౌరవ వేతనము చెల్లించు విధానములో కాంట్రాక్టు పద్ధతిపై స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.241 తేది: 15-10-2009 ప్రకారము ది.10-08-2010వ తేది వరకు తమ విధులలో కొనసాగించబడినారనియు మరియు ది.11-08-2010వ తేది ఒక రోజు గ్యాప్‌తో తిరిగి ది.12-08-2010వ తేది నుండి ది.31-12-2010వ తేది వరకు కాంట్రాక్టు పద్ధతిన కానసాగించవలసిన అవసరము ఉన్నందున, పైన నుదహరించిన కాంట్రాక్టు మెడికల్ ఆఫీసర్ల యొక్క సేవలు అత్యవసర సమయములయందు, మెడికల్ క్యాంపులు నిర్వహించుటకుగాను, కుటుంబ నియంత్రణ కార్యక్రమములు నిర్వర్తించుటయందును, పల్స్ పోలియో వంటి జాతీయ కార్యక్రమములు నిర్వర్తించుటకును వారి సేవలు అవసరమైనందున సదరు మెడికల్ ఆఫీసర్లను కాంట్రాక్టు పద్ధతిపై ది.31-12-2010 వరకు కొసాగించుటకు మరియు అందుకు అగు మొత్తం రూ.2,52,900/-లు మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీసు వారి సూచన చదవడమైనది. (Rc.F1-126663/2008).

37/70- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పట్టణ పేదరికమును నిర్మూలన నిమిత్తము మరియు ఇందిరా క్రాంతి పథము (IKP) అర్బన్ వారి కార్యక్రమములు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకములు అమలుపరచుటలో భాగముగా స్వయం సహాయక సంఘాలను బలపర్చుటకు అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (యు.సి.డి) విభాగమునందు తాత్కాలిక కాంట్రాక్టు పద్ధతిపై మైక్రో ఫైనాన్స్ స్పెషలిస్టుగా పనిచేయుచున్న శ్రీ సి.హెచ్.నారాయణ రావు గారి సర్వీసు కాల పరిమితి ది.22-10-2010తో ముగిసినందున మరియు వారి సేవలు యు.సి.డి. సెక్షను నందు ఇంకనూ అవసరమై యున్నందున శ్రీసి.హెచ్.నారాయణ రావును ది.23-10-2010 నుండి 22-10-2011 వరకు ఒక సంవత్సర కాలమునకు తాత్కాలిక కాంట్రాక్టు పద్ధతిలో కొనసాగించుటకు మరియు వారికి నెలకు రూ.16,000/- + 1000/- FTA = రూ.17,000/-లు చొప్పున 1 సంవత్సర కాలమునకు రూ.2,04,000/-లు గౌరవ వేతనము చెల్లించుటకు అనుమతి కోరుచూ మరియు వారికి పై పేర్కొనిన విధముగా గౌరవ వేతనమును జనరల్ ఫండ్ ద్వారా చెల్లించుటకు ఆమోదించవలసినదిగా కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి ప్రతిపాదన చదవడమైనది. (ఆర్.సి.యు2-34458/2007).

38/71- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.20-11-2010తో ముగియు కాలమునకు అక్కౌంట్స్ స్టేట్‌మెంట్, జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది. (ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
" కమీషనరు గారి టేబులునకు.

39/72- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పటమట ఏరియాలోని లేఅవుట్ ఓపెన్ స్పేస్ ఎల్.పి.నెం.315/78 మరియు 408/79బి నందు 1500 చ.మీ.లేదా 1794 చ.గ.ల స్థలము యోగా మరియు ఇతర సాంఘిక సేవా కార్యక్రమములు నిర్వహించుటకు 10-9-96 నుండి 9-9-99 వరకు కౌన్సిలు వారి తీర్మానము నెం.528,తేది:13-2-96 ప్రకారము గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.G.O.Rt.No.745 M.A., dt:30-7-96 ప్రకారము సంవత్సరమునకు రూ.10,000/-లు చొప్పున శ్రీ అరబిందో పర్ ఫెక్ట్ హూమనిటీ మరియు లైఫ్ అవేకనింగ్ ట్రస్టు(SAPHALA) వారికి లీజుకివ్వబడినది.

తదుపరి లీజు 10-9-99 నుండి 9-9-2009 వరకు సంవత్సరమునకు రూ.5,000/-లు చెల్లించు పద్దతిపై కౌన్సిలు వారి తీర్మానము నెం.643,తేది:27-6-01 నందు నిర్ణయించబడి లీజు పొడిగించబడినది. సదరు తీర్మానము ప్రకారము ప్రభుత్వము వారి అనుమతి కోరగా ఇప్పటివరకు ప్రభుత్వము వారి నుండి ఎటువంటి ఆదేశములు వచ్చియుండలేదు. ది.9-9-2009తో లీజుకాలము ముగిసిన తదుపరి సదరు స్థలమును స్వాధీనము చేయవలసినదిగా నోటీసు జారీ చేయగా, సదరు సంస్థ మేనేజింగ్ ట్రస్టీ వారు లీజుకాలమును నామమాత్రపు అద్దెపై మరియొక 20 సంవత్సరములకు పొడిగింపు చేయవలసినదిగా కోరియున్నారు.

లీజు షరతుల ప్రకారము " సఫల " వారు మొదటి మూడు సంవత్సరములకు అగ్రిమెంటు ఇచ్చియున్నారు. తదుపరి 10 సంవత్సరములకు అగ్రిమెంటు ఇచ్చియుండలేదు. సదరు ప్రాజెక్టును 24 నెలలలో పూర్తిచేయవలసియున్నది. సఫల వారికి భవన నిర్మాణము కొరకు G+2 కొరకు ప్లానును ది.1-8-98 తేదీన మంజూరు చేయబడినది. కానీ ఇప్పటివరకు వారు గ్రౌండుఫ్లోరు నిర్మించినారు. అదియును తలుపులు, కిటికీరెక్కలు బిగించి యుండలేదు. లీజు మొత్తములు పూర్తిగా 2009 వరకు చెల్లించియున్నారు.

నగరపాలక సంస్థ ఆదాయములు సమకూర్చుకొనుటకు మరియు ప్రస్తుత మార్కెట్లో సదరు స్థలము యొక్క విలువ దృష్ట్యా సఫల సంస్థ వారికి యిచ్చిన స్థలము లీజుకాలము 10-9-2009 నుండి మూడు సంవత్సరముల కాల పరిమితికే పొడిగించి, సంవత్సరమునకు అద్దె రూ.50,000/-లుగా నిర్ణయించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ సదరు మొత్తము చెల్లించుటకు సఫల సంస్థ వారు నిరాకరించిన యెడల సదరు స్థలమును నగరపాలక సంస్థ స్వాధీనము చేసుకొనుటకు అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్3-6295/95)

40/73- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన హోల్ సేల్ ఫ్లవర్ మార్కెట్ నందలి ఈ దిగువ తెలిపిన షాపులకు లీజు కాలపరిమితి వాటికెదురుగా చూపబడిన విధముగా ముగిసినందున సదరు షాపుల లీజు కాల పరిమితి మరియొక మూడు సంవత్సరముల కాలమునకు జి.ఓ.యం.యస్.నెం.389, తేది.24-9-2004 ప్రకారము ప్రస్తుత లీజు షరతుల ననుసరించి, ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 33 1/3 శాతము చొప్పున అద్దెను పెంపుదల చేయవలసివున్నది. మరియు కేంద్ర ప్రభుత్వము వారికి చెల్లించవలసిన 10% సర్వీసు టాక్సు కూడా లీజుదారుల నుండి వసూలు చేయవలసి వున్నది. సదరు షాపుల వివరములు ఈ దిగువ చూపబడినవి.

## Wholesale Flower Market:-

| S.No | Shop No. | Name of the Lessee | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhan-ced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 8 | Shaik Ajijunnisa W/o.Jani | 16-11-2010 | 896 | 299 | 1195 | 120 | 17-11-2010 to 16-11-2013 |
| 2 | 58 | Ch.Ramesh | 16-11-2010 | 896 | 299 | 1195 | 120 | 17-11-2010 to 16-11-2013 |

కావున పైన ఉదహరించిన 2 షాపుల లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుచూ ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెను 33 1/3 శాతము చొప్పున పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N1-32241/2004)

41/74- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన బ్రహ్మానందరెడ్డి మున్సిపల్ కార్పోరేషన్ కాంప్లెక్స్ సెల్లార్ పార్కింగ్ నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టు ది.30-11-2010తో ముగియుచున్నది. సదరు పార్కింగ్ స్థలమును ఒక సంవత్సర కాలముపాటు అనగా ది.1-12-2010 నుండి ది.30-11-2011 వరకు లీజుకిచ్చుటకుగాను ది.10-11-2010న బహిరంగ వేలము నోటీసు సూర్య దిన పత్రిక నందు ప్రచురించడమైనది. సదరు వేలము నోటీసు ప్రకారము ది.18-11-2010న సీల్డు టెండర్లు పిలువబడి ఈ దిగువ తెలిపిన టెండరుదారులు నిర్ణయింపబడిన EMD మొత్తమును చెల్లించి టెండరునందు పాల్గొన్నారు.

| S. No | Name of the Tenderer Sarvasri / Smt: | Offset value fixed by the Office Rs. | Amount offered in Tender Rs. | Amount offered in Open auction Rs. | E.M.D. Paid Rs. |
|---|---|---|---|---|---|
| 1 | Sri B.Venkateswara Rao | 1,03,230/- | 1,03,500/- | -- | 25,808/- |
| 2 | Sri G.Bose Babu | 1,03,230/- | 1,04,000/- | 1,10,000/- | 25,808/- |

పై తెల్పిన స్టేట్‌మెంట్ ప్రకారము హెచ్చు టెండరు మొత్తము రు.1,10,000/-ఆఫరు చేసిన శ్రీ జి.బోసు బాబు గారికి ది:1-12-2010 నుండి 30-11-2011 వరకు బ్రహ్మానందరెడ్డి మున్సిపల్ కార్పోరేషన్ కాంప్లెక్స్ సెల్లార్ పార్కింగ్ నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఇచ్చుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N3-17457/2005)

42/75- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అజిత్‌సింగ్‌నగరులోని L.P.No.47/74 నందు గల 6,376 చ.గ.ల స్థలమును సంవత్సరమునకు రూ.400/-ల అద్దెపై 1977 నుండి 2002 వరకు శ్రీ రామకృష్ణ సమితి వారికి 25 సం.ములకు లీజుకు యివ్వబడినది. 12-6-2002 నాటితో లీజుకాలము ముగిసిన తదుపరి స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.372 నందు ఒక సంవత్సరమునకు రూ.25,000/-లు చొప్పున వసూలు చేయుటకు తదుపరి ప్రతి 3 సంవత్సరములకు అద్దె 33 1/3% పెంచుటకు తీర్మానించియున్నారు. ది.20-7-2007 మరియు 28-8-2008 తేదీ గల తమ లేఖలందు శ్రీ రామకృష్ణ సమితి వారు సంవత్సరమునకు రూ.25,000/-లు లీజుసొమ్ము చెల్లించుట భారమగుననియూ, సదరు లీజు సొమ్ము విషయము పున:పరిశీలించవలసినదిగాను గతములో ఇచ్చిన మాదిరిగా సంవత్సరమునకు రూ.400/-ల లీజు మొత్తముపై 25 సంవత్సరములకు లీజుకు గాని లేదా ఆనాటి ప్రభుత్వ నామమాత్రపు ధరకు సదరు స్థలమును విక్రయించవలసినదిగాను కోరియున్నారు. సదరు అభ్యర్దనపై తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచగా, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.237, తేది:15-10-2008 నందు 2002 నుండి 2005 సం.రము వరకు సం.నకు రూ.4,000/-లు చొప్పున అద్దెను నిర్ణయిస్తూ, 3 సం.రములకు 2005 నుండి 2008 వరకు 33 1/3% పెంచుతూ, తదుపరి కాలము 2008 నుండి 2011 వరకు 3 సం.రములకు 33 1/3% అద్దెను పెంచుతూ, లీజు కాలము పొడిగించుతూ ఆమోదించియున్నారు.

శాంతినగర్, పాయకాపురంలోని నగరపాలక సంస్థకు చెందిన ఎ.1.22 సెంట్ల స్థలమును శ్రీ రామకృష్ణ సమితి శ్రీ శారదా విద్యాలయం వారికి పాఠశాల నిర్వహించుకొనుటకుగాను 1981వ సంవత్సరమునందు 25 సంవత్సరములకు కౌన్సిల్ వారి తీర్మానము నెం.241,తేది:13-5-1981

ప్రకారము ఉచితముగా లీజుకివ్వబడినది. సదరు లీజుకాలము 2006 సంవత్సరముతో ముగిసినది.

1) శ్రీ రామకృష్ణ సమితి వారికి అజిత్‌సింగ్ నగరులో ఇచ్చిన 6,376 చ.గ.ల స్థలము ప్రస్తుత లీజుకాలము 11-6-2011తో ముగియుచున్నది.

2) శాంతినగర్ పాయకాపురంలోని ఎ.1.22 సెంట్ల స్థలము లీజుకాలము 2006వ సంవత్సరముతో ముగిసినది.

కావున నగరపాలక సంస్థ ఆర్ధిక పరిస్థితుల దృష్ట్యా ఆదాయములు సమకూర్చుకొనుటకు మరియు ప్రస్తుత మార్కెట్‌లోని అద్దె విలువల ప్రకారము సింగ్‌నగరులోని 6376 చ.గ.ల స్థలమును మరియూ శాంతినగర్, పాయకాపురంలోని ఎ.1.22 సెంట్ల స్థలముల లీజుకాలము మరియు అద్దెలను ఈ క్రింది తెలిపిన విధముగా నిర్ణయించవచ్చును.

| స్థలము వివరము | ప్రస్తుతము నిర్వహించబడుచున్న పాఠశాల | ప్రస్తుత లీజుకాలము | పొడిగించవలసిన లీజుకాలము | ప్రస్తుతము చెల్లించుచున్న అద్దె సం.మునకు రూ. | ప్రతిపాదించుచున్న అద్దె సం.మునకు రూ. |
|---|---|---|---|---|---|
| అజిత్‌సింగ్ నగరులోని ఎల్.పి.నెం.47/74 నందు గల 6,376 చ.గ.ల స్థలము | శ్రీ వివేకానంద సెంటినరీ హైస్కూల్ | 11-6-2011 | 12-6-2011 to 11-6-2014 | 7,111/- | 1,50,000/- |
| శాంతినగర్, పాయకాపురంలోని ఎ.1.22 సెంట్ల స్థలము | శ్రీ శారదా విద్యాలయం | 2006 | 1-6-2006 to 31-5-2009 | ఉచితము | 2,50,000/- |
| | | | 1-6-2009 to 31-5-2012 | -- | 3,33,325/- |

కావున శ్రీ రామకృష్ణసమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న పై రెండు పాఠశాలల స్థలముల విలువ ప్రస్తుత మార్కెట్లో చాలా ఎక్కువగా వున్నప్పటికిని సదరు స్థలములలో పాఠశాలలు నిర్వహించుచున్నందున వారికి పై తెలిపిన ప్రకారము నామమాత్రపు లీజు మొత్తములు పెంపుదల చేసి మరియొక మూడు సంవత్సరములు లీజుకిచ్చుటకుగాను మరియు శ్రీ రామకృష్ణసమితి, శారదా విద్యాలయం, పాయకాపురం వారికి 2006 సం.ము నుండి సంవత్సరమునకు రూ.2,50,000/-ల అద్దెపై ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% పెంపుదల చేసి లీజుకిచ్చుటకుగాను అనుమతి కోరటమైనది. అట్లు పై తెలిపిన రెండు స్థలములకు పెంపుదల చేసిన లీజు మొత్తముపై వారికి అంగీకారము లేనిచో పై రెండు స్థలముల లీజును రద్దు పరచి నగరపాలక సంస్థ స్వాధీనము చేసుకొనుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్2-45017/76)

43/76- విజయవాడ నగరపాలక సంస్థకు ప్రస్తుతము ఆదాయము తగినంతగా లేనందున ఆఫీసు నిర్వహణ చాలా కష్టముగా వున్నందున వివిధ కమర్షియల్ కాంప్లెక్సులు మరియు మార్కెట్లలో గల షాపులు మరియు ప్లాట్ ఫారములకు గతములో ఆశీళ్ళు వసూలు చేస్తున్న ప్లాట్‌ఫారాలకు మరియూ షాపులను కొనుగోలు చేసి పేరు మార్పు చేసుకొనని షాపులకు పేరుమార్పు తదితర వాటిని చేయుట వలన ఎస్టేట్ సెక్షన్ నందు ప్రస్తుతము వున్న ఆదాయమును పెంపుదల చేయవచ్చును.

కావున ఈ దిగువ తెలిపిన సూచనలను అమలు చేసిన యెడల నగరపాలక సంస్థ ఎస్టేట్ సెషన్ యొక్క రెవిన్యూ పెరుగు అవకాశము కలదు.

| | |
|---|---|
| విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములో గల వివిధ మార్కెట్లలలో గతములో ఆసీళ్ళు వసూలు చేస్తూ ప్రస్తుతము ఏవిధమైన అద్దె చెల్లించకుండ ఉపయోగించుచున్న ప్లాట్ ఫారం మరియు షాపుల యాజమానుల నుండి ఈ క్రింది విధముగా అద్దె నిర్ణయించిన యెడల నగరపాలక సంస్థకు ఆదాయము సమకూరే అవకాశము కలదు.<br>1) రాజగోపాలాచారి కూరగాయల మార్కెట్‌లో కూరగాయల ప్లాట్ ఫారంలు 88 చేపలు మరియు మాంసం అమ్ముకొను ప్లాట్ ఫారం 15 వెరశి 103 షాపులు మరియు ప్లాట్ ఫారములకు (ఒక్కొక్క షాపు / ప్లాట్ ఫారంనకు రూ.300/-, రూ.500 మరియూ రూ.1000/-లుగా అద్దె నిర్ణయించవచ్చును)<br>Big Size Shops(10):<br>10 x 1000 = 10,000<br>Small Size Shops(37):<br>37 x 500 = 18,500<br>Plat Forms(56):<br>56 x 300 = 16,800<br>45,300<br>45,300 x 12 = Rs. 5,43,600/- | Rs.5,43,600/- |
| 2) దుర్గాపురం మార్కెట్ట్ నందు గల 17 ప్లాట్ ఫారంలు (ఒక్కొక్క ప్లాట్ ఫారంనకు నెలకు రూ.500 చొప్పున అద్దె నిర్ణయించిన యెడల సమకూరు ఆదాయము 17 x 500 = Rs. 1,02,000/- | Rs.1,02,000/- |
| 3) శాంతి నగరు మార్కెట్ నందు గతములో ఆశీళ్ళు వసూలు చేసుకున్న ప్రకారము ప్రస్తుతము అదే అద్దె చెల్లించుచున్నందున అద్దె పెంపుదల ఈ క్రింది విధముగా చేయవచ్చును.<br>ప్రస్తుతమున్న రూ.75/-లు నుండి రూ.300/- లకు మరియూ రూ.125/- నుండి రూ.600/-లకు పెంపుదల చేయుటవలన సమకూరు ఆదాయము.<br>ఆశీళ్ళు ప్రకారము:<br>New - Old = Difference<br>600 - 125 = 475x15 = 7125<br>300 - 75 = 225 x 15 =3375<br>అద్దె వ్యత్యాసము 10500 | Rs.1,26,000/- |
| గోవిందరాజులు మార్కెట్ షాపులు గతములో ఆశీళ్ళు ప్రకారము చెల్లించుచున్న అద్దెను రూ.225/-ల నుండి రూ.1000/-లకు పెంపుదల చేయుట వలన వచ్చు ఆదాయము<br>ఆశీళ్ళు ప్రకారము:<br>63 x 225 = New - Old = Difference<br>1000 - 225 = 875x63= 48,825<br>48,825 x 12 = రూ.5,85,900/- | రూ.5,85,900/- |

| | |
|---|---|
| గవర్నరుపేట చేపల మార్కెట్టు నందు గతములో ఆశీళ్ళు ప్రకారము 53 ప్లాట్ ఫాంలకు చెల్లించుచున్న అద్దెను రూ.225/-ల నుండి రూ.1000/-లకు పెంపుదల చేయుట వలన వచ్చు ఆదాయము<br>ఆశీళ్ళు ప్రకారము:<br>53 x 225 = New - Old = Difference<br>1000 - 225 = 875x53= 41,075<br>41,075 x 12 = రూ.4,92,900/- | రూ.4,92,900/- |
| గవర్నరుపేట చేపల మార్కెట్టు ఎంట్రన్స్ నందు గల నాలుగు షాపులు గతములో ఆశీళ్ళు ప్రకారము చెల్లించుచున్న అద్దెను రూ.225/-ల నుండి రూ.3000/-లకు పెంపుదల చేయుట వలన వచ్చు ఆదాయము<br>ఆశీళ్ళు ప్రకారము:<br>4 x 225 = 900<br>New - Old = Difference<br>3000 - 225 = 2775x4=11,100<br>11,100 x 12 = రూ.1,33,200/- | రూ.1,33,200/- |
| గవర్నరుపేట చేపల మార్కెట్టు నందు గల 32 ప్లాట్ ఫారంలు గతములో డి.& ఓ.ట్రేడ్ లైసెన్సులు మాత్రమే చెల్లించుచూ ఏవిధమైన అద్దె చెల్లించని 32 షాపులకు ఒక్కొక్క షాపునకు రూ.1,000/-లు చొప్పున అద్దె నిర్ణయించిన యెడల సమకూరు ఆదాయము<br>32x1000x12 =Rs.3,84,000/- | Rs.3,84,000/- |
| న్యూ కె.జి.మార్కెట్ నందు కూరగాయల షాపు గోడల ప్రక్కన ఎట్టి అనుమతి లేకుండా అనధికారికముగా వ్యాపారం చేయుచున్న 70 మంది కూరగాయల వ్యాపారుల నుండి ఎన్క్రోచ్మెంట్ చార్జీల నిమిత్తం ఒక్కొక్క ప్లాట్ ఫాం నుండి రూ.500/-లు వసూలు చేయుట వలన సమకూరు ఆదాయము<br>70x500x12 = Rs.4,20,000/- | Rs.4,20,000/- |
| పాత కాళేశ్వరరావు మార్కెట్ మెయిన్ ఎంట్రన్స్‌నకు యిరుప్రక్కలా మరియూ ప్లాట్ ఫాం ఎంట్రన్స్ ప్రక్కన గత 25 సంవత్సరముల నుండి అనధికారికముగా వ్యాపారం చేసుకొనుచున్న 10 మంది నుండి ఎన్క్రోచ్మెంట్ ఫీజు క్రింద ఒక్కొక్కరి నుండి రూ.1,000/-లు చొప్పున అడ్మినిస్ట్రేషన్ చార్జీలు విధించుట వలన సమకూరు ఆదాయము<br>10x1000x12 = Rs.1,20,000/- | Rs.1,20,000/- |
| నగరపాలక సంస్థ పరిధిలో గల వివిధ కాంప్లెక్సులలో ఖాళీగా వున్న షాపులు మరియు ఆఫీసు స్థలములను ఆక్షన్ నిర్వహించుకొనుట అద్దెగా సమకూరు ఆదాయము<br>ఖాళీ షాపులు = 55<br>ఖాళీ స్థలములు(కాంప్లెక్సులలో) = 5<br>అద్దె:84,103 x 12 = Rs.10,09,236/-<br>అద్దె:79514 x 12 = Rs. 9,54,163/- | Rs.10,09,236/-<br>Rs.9,54,163/- |
| భవానీపురం లారీ స్టాండు నందు వాహనం నుండి పార్కింగ్ ఫీజు నిమిత్తం వసూలు చేయవలసిన మొత్తమును అనగా రూ.30/- నుండి రూ.100/-నకు మరియూ రూ.20/- నుండి రూ.75/-నకు పెంపుదల చేయుట వలన సమకూరు ఆదాయము | రూ.25,00,000/- |

| | |
|---|---|
| నగరపాలక సంస్థ ఆధీనములో గల 60 కమ్యూనిటీ హాళ్ళలో 29 కమ్యూనిటీ హాళ్ళు ఆఫీసు వారు హెల్త్ సెంటర్లు, కుట్టుశిక్షణా కేంద్రములు మరియు గ్రంధాలయాలుగా ఉపయోగించుకొనుచున్నారు. మిగిలిన 31 కమ్యూనిటీహాళ్ళలో 21 కమ్యూనిటీహాళ్ళ యందు ఐ.సి.డి.ఎస్.వారి అంగన్ వాడీ కేంద్రముల నిర్వహణలో కలవు. సదరు 21 కమ్యూనిటీహాళ్ళను మినహాయించి, యింకనూ మిగిలిన 10 కమ్యూనిటీహాళ్ళ టెండరు-కం-ఆక్షన్ నందు కేటాయించిన యెడల ఒక్కొక్క కమ్యూనిటీ హాలునకు సుమారుగా సమకూరు ఆదాయము<br>రూ.50,000 x 10 | రూ.5,00,000/- |
| ఎన్.టి.ఆర్.షాపింగ్ కాంప్లెక్స్ సెల్లార్ నందు తూర్పు భాగమున గల కారిడార్ నందు నడక దారి పోను మిగిలిన భాగము నందు రెండు పాసేజీలను ఎవరూ ఉపయోగించనందున వాటితో కలపి సుమరుగా 12 షాపులు నిర్మించి అద్దెకు యిచ్చిన యెడల ఒక్కొక్క షాపునకు నెలకు అద్దె నిమిత్తము రూ.2,000/-లు చొప్పున ఆఫీసునకు సమకూరు ఆదాయము<br>12 x 2000 x 12 = Rs.2,88,000 | రూ.2,88,000/- |
| వస్త్రలత షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపులకు గతములో అనగా 2008లో 33 1/3% అద్దె పెంపుదల చేయుట వలన అసోసియేషన్ వారు కోర్టులను ఆశ్రయిచుట వలన సదరు కోర్టు వారు నగరపాలక సంస్థకు అనుకూలముగా తీర్పు యిచ్చినందున కోర్టు వారి ఆదేశముల ప్రకారము అద్దె బకాయిలు వసూలు చేయుట వలన సమకూరు ఆదాయము | రూ.1,68,00,000/- |
| సఫల సంస్థ వారికి నగరపాలక సంస్థ వారు లీజులకిచ్చిన స్థలమును లీజుమొత్తము రూ.5,000/-ల నుండి రూ.50,000/-లకు పెంపుదల చేయుటవలన సమకూరు ఆదాయము | రూ.45,000/- |
| సింగ్ నగర్ రామకృష్ణ మిషన్ వారికి స్కూలు ఏర్పాటు నిమిత్తం కేటాయించిన స్థలమునకు లీజు నెలకు రూ.7,111/- నుండి రూ.1,50,000/-లు పెంపుదల చేయుట వలన సమకూరు ఆదాయము | రూ.1,42,889/- |
| పాయకాపురం రామకృష్ణ మిషన్ వారికి శ్రీ శారదా విద్యాలయం నిర్వహణ నిమిత్తం గతంలో ఉచితంగా ఇచ్చిన స్థలమునకు 2006వ సం.ము నుండి సం.నకు రూ.2,50,000/-ల మరియు ప్రతి మూడు సం.ములకు 33 1/3% లీజుపై పెంపుదల చేసి యిచ్చిన యెడల సమకూరు ఆదాయము | రూ.5,83,000/- |
| డ్వాక్రా క్యాంటీన్లకు, ఎన్.టి.ఆర్.కాంప్లెక్సు ప్రక్కన మరియు ఐ.జి.ఎం.ఎస్.కాంప్లెక్స్ ప్రక్కన గల వారికి పాత అద్దె పెంపుదల వలన సమకూరు ఆదాయము<br>New - Old = Difference:<br>10000 - 2215 = 7,785(NTR):<br>8000 - 1785 = 6,215(IGMS)<br>14,000 x 12 = రూ.1,68,000/- | రూ.1,68,000/- |
| ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం కాంప్లెక్స్ ముందు భాగమున పార్కింగ్ స్థలము నూతనముగా ఏర్పాటు చేయుట వలన నగరపాలక సంస్థకు సమకూరు ఆదాయము | రూ.1,00,000/- |
| పాత కాళేశ్వరరావు మార్కెట్ నందు గల 7 ఖాళీ షాపులు అద్దెకిచ్చుట వలన సమకూరు ఆదాయము | రూ.3,00,000/- |

| | |
|---|---|
| నగరపాలక సంస్థ ఆధీనములో గల వివిధ షాపింగ్ కాంప్లెక్సులలో గల షాపులను అనధికారికముగా కొనుగోలు చేసుకొని పేరు మార్పు చేసుకొనని షాపులను పేరు మార్పు చేసుకొను నిమిత్తం స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన యెడల సుమారుగా 175 షాపులు పేరు మార్పు చేయవచ్చును. అట్లు చేయుట వలన ఆఫీసునకు సమకూరు ఆదాయము. స్పెషల్ డ్రైవ్ నిర్వహించుటకుగాను ఇనస్పెక్షన్ స్క్వాడ్‌ను అప్పాయింట్ చేయుటకు గాను అనుమతి కోరడమైనది. | రూ.1,50,00,000/- |
| ఖాళీ షాపులు మరియు స్థలములు అద్దెకిచ్చుట వలన వచ్చు గుడ్ విల్ | రూ.32,52,750/- |
| ఎన్.టి.ఆర్.కాంప్లెక్సు సెల్లార్ కారిడార్ నందు నూతనముగా ఏర్పాటు చేయు 12 షాపులకు గుడ్ విల్ నిమిత్తం సమకూరు ఆదాయము<br>12 x 1,00,000/- = 12,00,000/- | Rs.12,00,000/- |

వివిధ కాంప్లెక్సులు, మార్కెట్లలో మరియు పార్కింగ్ స్థలాలు
అద్దె పెంపు చేయుట వలన వచ్చు ఆదాయము .. 2,72,98,684/-

వివిధ కాంప్లెక్సులలో షాపులు అద్దెకిచ్చుట వలన మరియు
ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయుట వలన గుడ్‌విల్
రూపములో సమకూరు ఆదాయము .. 44,52,780/-

వివిధ కాంప్లెక్సులలో గల షాపుల పేరుమార్పు చేయుటవలన
సమకూరు ఆదాయము(పేరు మార్పు చార్జీలు) .. 1,50,00,000/-
-----------------
వెరశి మొత్తము: 4,57,51,464/-
-----------------

కావున పై తెలిపిన ప్రకారం నగరపాలక సంస్థకు సంబంధించిన మార్కెట్లలోగల షాపులకు అద్దె పెంపుదల మరియు గతములో ఆశీళ్ళు వసూలు చేయుచున్న షాపులకు నూతనంగా అద్దె విధించుటకు, నూతనంగా పార్కింగ్ ఏర్పాటు చేయుట మరియూ షాపుల పేరు మార్పు తదితర వాటిపై తగుచర్యలు తీసుకొను విషయముపై తగు ఆదేశముల కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్2-161734/2010)

44/77 - విజయవాడ నగరపాలక సంస్థ వారు మునిసిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ క్రింద జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ప్రాజెక్ట్ పథకములో మూడు డీసిల్టింగ్ మిషన్స్ (సూపర్ సక్కర్ యూనిట్స్) కొనుగోలు చేయుటకు ఈ కార్యాలయపు వర్క్ ఆర్డర్ నెం.Rc.V1-129036/2010, తేది.23-8-10 ఇవ్వడమైనది. ఈ వాహనములను మనుషులు ద్వారా పని చేయుటకు వీలు కాని ప్రదేశములలో అనగా రైల్వే ట్రాక్‌ల క్రింద, కల్వర్ట్స్ క్రింద, రద్దీరోడ్డులలో గల పెద్ద డ్రైన్‌లు, పెద్ద కల్వర్ట్సు మరియు నగరములోని మూడు సర్కిల్స్ నందలి పెద్ద డ్రైన్‌లలో డీసిల్టింగ్ చేయుటకు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌లో క్లీన్ చేయుటకు ఉపయోగించెదరు. ఈ వాహనములు త్వరలో కార్పోరేషన్ కు సరఫరా కాబడును. వీటి ఆపరేషన్ మరియు మెయింటినెన్స్ (రిపేర్లకు, పనిచేయించుటకు, పర్యవేక్షణకు) అనుభవము మరియు సాంకేతిక పరిజ్ఞానము గల సిబ్బంది కావలసి యున్నది. అలాంటి వాహనములు ఇంత వరకు కార్పోరేషన్‌లో లేనందువలన వాటిని ఉపయోగించు అనుభవము మరియు పరిజ్ఞానము గల సిబ్బంది కార్పోరేషన్ నందు లేరు. కావున ఒక సంవత్సరమునకు టెండరు ద్వారా మూడు డీసిల్టింగ్ మిషన్స్ (సూపర్ సక్కర్ యూనిట్స్) ప్రతి సెట్ కు రెండు డంపింగ్ టాంక్‌లు గల వెహికల్స్ ఆపరేషన్ మరియు మెయింటినెన్స్ కొరకు అనగా డీసెల్ ఆయిల్, యింజన్ ఆయిల్, గ్రీజ్ మరియు యితర లూబ్రికెంట్ ఆయిల్స్ నగరపాలక సంస్థ సరఫరా చేయు పద్ధతి పై ప్రతిపాదించుచు అందుకు అగు అంచనా రూ.44,25,972.00 లు తయారు చేయడమైనది.

కావున సదరు మూడు డీసిల్టింగ్ మిషన్స్ (సూపర్ సక్కర్ యూనిట్స్) ప్రతి సెట్ కు రెండు డంపింగ్ టాంక్‌లు గల వెహికల్స్ ఆపరేషన్ మరియు మెయింటినెన్స్ కొరకు అనగా డీసెల్ ఆయిల్, ఇంజన్ ఆయిల్, గ్రీజ్ మరియు ఇతర లూబ్రికెంట్ ఆయిల్స్ నగరపాలక సంస్థ సరఫరా చేయు పద్ధతిపై ఒక సంవత్సర

కాలమునకు నిర్వహణకు అగు వ్యయము రూ.44,25,972.00 లు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

ఈ అంశము పై స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.11, తేది. 27-10-10 ద్వారా పూర్తి వివరములతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

యిందుపై డీసిల్టింగ్ మిషన్ యొక్క ఒక సంవత్సర కాలమునకు నిర్వహణకు అగు పూర్తి వివరములతో క్రింది విధముగా తెలియచేయడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సుమారు మొత్తము 835Km పొడుగు వర్షపు నీరు డ్రైన్స్ కలవు వీటి నిర్వహణకు గాను 3 యింజనీరింగ్ సర్కిల్స్ వారు పూడిక తీయుటకు ప్రతి సంవత్సరము అధిక మొత్తంలో ఖర్చు చేయుచున్నారు. దీనితో పాటు రోజువారి కూలీలను కూడా ఉపయోగించుచున్నారు. పెద్ద డ్రైన్స్‌లో పనివారు పనిచేయుటకు తగిన స్థలము మరియు తగిన మాన్‌హోల్స్ లేనందున రైల్వేట్రాక్ క్రింద మరియు జనసాంద్రత హెచ్చుగా ఉండు రోడ్ల క్రింద గల కల్వర్టుల నందు పూడిక మట్టిని తీయుటకు సిబ్బందికి సాధ్యం కావడం లేదు మరియు విజయవాడ నగరములో అధిక వర్షపాతం 80mm/1 Hour వలన కొండలపైన రోడ్లపైన గల మట్టి, వర్షపునీటి ఉధృతికి డ్రైన్స్‌లోనికి ప్రవేశించి పొంగుచున్నవి. గత 5 సంవత్సరముల నుండి 1టౌన్ ప్రాంతము వర్షాకాలము లలో రోడ్లపై 3 నుండి 5 అడుగుల నీరు నిలుచుచున్నది. మరియు దీని కారణముగా 3 నుండి 6 గంటలు ప్రజలు యిబ్బంది పడుచున్నారు. 2009 సంవత్సరము సెప్టెంబరు నెలలోని అధిక వర్షపాతమునకు 1-టౌన్ ప్రాంతము 48 గంటలు నీటిలో ఉండు పరిస్థితి వచ్చినది. దీనికి గల కారణం డ్రైన్స్‌లో మట్టి, పూడిక మనుషులతో తీయుటకు వీలుగాని పరిస్థితిగా గుర్తించి డీసిల్టింగ్ మిషన్‌ను ఉపయోగించి తీయుట వలన సమస్య పరిష్కారము చేయ వచ్చును. అందువలన 3 డీసిల్టింగ్ మెషిన్స్ (సూపర్ సక్కర్ యూనిట్) 3 సర్కిల్స్ కలిపి ప్రతి సెట్‌కు రెండు డంపింగ్ టాంకులు గల వెహికల్స్ కొనుగోలు చేయుటకు నిర్ణయించి జె.ఎన్.ఎన్. యు.ఆర్.యం యం.ఎస్.డబ్ల్యు ప్రాజెక్ట్ లో Rc.V1-129036/10, తేది.23-8-10 ద్వారా టెండర్లు పిలవడమైనది. ఢిల్లీ నగరపాలక సంస్థ వారు డీసిల్టింగ్ మెషిన్ వెహికల్స్ కొనుగోలు మరియు 6 సంవత్సరముల పాటు నిర్వహణతో కలిపి ఒకే సంస్థ వారికే టెండరు ద్వారా అప్పగించడమైనది. కానీ, జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ప్రాజెక్ట్ నందు నిర్వహణకు అనుమతి లేనందున వెహికల్స్ మరియు మెషిన్‌లకు మాత్రమే కొనుగోలు చేయుటకు మాత్రమే టెండర్లు పిలిచి M/s.KAM Avida, Pune వారికి వర్క్‌ఆర్డర్ యివ్వడమైనది. ఈ డీసిల్టింగ్ మిషిన్స్ (సూపర్ సక్కర్ యూనిట్) ఆపరేషన్ మరియు మెయింటినెన్స్ కు కావలసిన ఆయిల్స్, లూబ్రికెంట్స్ ను విజయవాడ నగరపాలక సంస్థ వారు అవసరమైన మేరకు సరఫరా చేయుటకు అనగా ఆయిల్స్‌పై కాంట్రాక్టరు లాభము లేకుండా మరియు వెహికల్ ఉపయోగించినంత వరకు అవసరమైన ఆయిల్ ఇచ్చుట జరుగును. ఈ మూడు డీసిల్టింగ్ మెషిన్స్‌ను ఉపయోగించుటకు ఈ క్రింది చూపిన సిబ్బంది కావలెను.

| | | |
|---|---|---|
| 1 | డ్రైవర్లు హెవి లైసెన్స్ తో (స్టాండ్‌బై ఒకరితో) | - 10 మంది |
| 2 | హెల్పర్లు (స్టాండ్‌బై ఒకరితో) | - 19 మంది |
| 3 | ఆపరేటర్లు మరియు సర్వీసింగ్ అసిస్టెంట్ | - 3 |
| 4. | సర్వీసింగ్ యింజనీర్ మరియు సూపర్‌వైజర్ | - 1 |

వీటి ఆపరేషన్ మరియు మెయింటినెన్స్ కొరకు (రిపేర్లకు, పనిచేయించుటకు, పర్యవేక్షణకు) అనుభవము మరియు సాంకేతిక పరిజ్ఞానము గల సిబ్బంది కావలసి యున్నది. అలాంటి వాహనములు ఇంత వరకు కార్పోరేషన్‌లో లేనందువలన వాటిని ఉపయోగించు అనుభవము మరియు పరిజ్ఞానము గల సిబ్బంది కార్పోరేషన్ నందు లేరు.

సదరు 3 డీసిల్టింగ్ మెషిన్స్ రోజూ వారీ మెయింటినెన్స్, రిపేర్లు, బ్రేక్ డౌన్ మరియు యితర రిపేర్లు చేయుటకు (కొనుగోలు ఖర్చు రూ.4,41,90,00 పై) సంవత్సరమునకు 1.22% ఖర్చు అగునని అంచనా వేయడమైనది. (సిబ్బంది వేతనములు 2010-11 సంవత్సరపు SSR ప్రకారము లెక్కించడమైనది).

కావున సదరు 3 డీసిల్టింగ్ మెషిన్స్ రోజుకు 8 గంటలు చొప్పున నెలలో 26 రోజులు పనిచేయుటకు 3 డీసిల్టింగ్ మెషిన్స్ నెలకు అగు ఖర్చు రూ.3,68,831.00 గా అంచనా వేసి సంవత్సరమునకు 3 డీసిల్టింగ్ మెషిన్స్ నిర్వహణ కొరకు రూ.44,25,972.00 గా అంచనా తయారు చేయడమైనది. సదరు అంచనాను కాంట్రాక్టు కమిటీవారి ఆమోదము పొందిన తదుపరి టెండరు పిలిచి అతి తక్కువ కోట్ చేసిన కాంట్రాక్టరుకు నిర్వహణ పని అప్పగించబడును. సిబ్బంది మరియు నిర్వహణతో సంబంధము లేకుండా నెలలో పనిచేసిన రోజులు మరియు గంటలు ప్రాతిపదికన కాంట్రాక్టరుకు సొమ్ము చెల్లించబడును.

కావున సదరు 3 డీసిల్టింగ్ మిషన్స్ (సూపర్ సక్కర్ యూనిట్స్) ప్రతి సెట్‌కు రెండు డంపింగ్ టాంక్‌లు గల వెహికల్స్ ఆపరేషన్ మరియు మెయింటినెన్స్ కొరకు అనగా డీసిల్ ఆయిల్, ఇంజన్ ఆయిల్, గ్రీజ్ మరియు ఇతర లూబ్రికెంట్ ఆయిల్స్ నగరపాలక సంస్థ సరఫరా చేయు పద్ధతిపై ఒక సంవత్సర కాలమునకు నిర్వహణకు అగు వ్యయము రూ.44,25,972.00 లు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.V1-129036/10)

45/78- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో నీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసులు నిర్వహణ కొరకు ఈ క్రింది తెలిపిన విధముగా కాంట్రాక్టు వర్కర్ల సేవలు అవసరమై ఉన్నది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ | ప్రస్తుతం SSR ప్రకారము రేటు రోజునకు | అంచనా మొత్తము Rs. |
|---|---|---|---|---|---|
| 1 | సర్కిల్-3 | వాటర్ సప్లై, యు.జి.డి. (అన్‌స్కిల్డ్) | 121 | 274.40 | 26,56,192-00 |
| 2 | | ఎలక్ట్రీషియన్స్ (స్కిల్డ్) | 11 | 361.20 | 3,17,856-00 |
| 3 | | వాటర్ సప్లై, యు.జి.డి. (సెమీస్కిల్డ్) | 48 | 331.80 | 12,74,112-00 |
| 4 | | ఇ.ఎస్.ఐ. పి.ఎఫ్. వగైరాలు | Etc., | L.S. | 7,41,840-00 |
| 80 రోజులకు కావలసిన మొత్తము | | | 180 | | 49,90,000-00 |
| Say Rs.in Lakhs | | | | | 49.90 |

80 రోజులకు కావలసిన మొత్తము = రూ. 49,90,000-00 = 49.90 లక్షలు

పైన తెలుపబడిన కాంట్రాక్టు లేబరుకు మంజూరు చేయబడిన కాల పరిమితి ది.2-12-2010తో ముగియుచున్నది

నీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల నిర్వహణ కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనములు 03-12-2010 నుండి 80 రోజులకు షుమారు రూ.49.90 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసుల నిర్వహణకు వ్యయము రూ.49.90 లక్షలు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E.E.-3-161342/2010).

46/79- నగరపాలక సంస్థ ఆధ్వర్యములో నిర్వహించుచున్న 3 నెం. కమర్షియల్ పార్కులు అనగా రాజీవ్ గాంధీ పార్కు, కె.యల్. రావు పార్కు మరియు డా. బి.ఆర్. అంబేద్కర్ & రాఘువయ్య పార్కులలో ప్రవేశ రుసుము పెద్దలకు రూ.5/- మరియు పిల్లలకు రూ.2/-లు వసూలు చేయుట జరుగుచున్నది.

ప్రస్తుతము పెరిగిన జీతభత్యములు, ఇతర ఆట పరికరముల నిర్వహణ, క్రొత్త హంగులు అనగా విద్యుద్దీప అలంకరణ, గ్రీనరీ అభివృద్ధి, క్రొత్త ఆట పరికరముల ఏర్పాటు మొదలైన కారణముల వలన పార్కుల యొక్క నిర్వహణ వ్యయము కూడా పెరిగియున్నది. కావున, సదరు పార్కుల ప్రవేశ రుసుము పెంచవలసియున్నది.

కావున, 3 నెం. కమర్షియల్ పార్కులు అనగా రాజీవ్ గాంధీ పార్కు, కె.యల్. రావు పార్కు మరియు డా. బి.ఆర్. అంబేద్కర్ & రాఘువయ్య పార్కులలో ప్రవేశ రుసుము పెద్దలకు రూ.10/- మరియు పిల్లలకు రూ.5/-లు వసూలు చేయుటకు మరియు ప్యాకేజి రేటు రూ.25/-లు (అనగా ఎంట్రీ టిక్కెట్ + 1 నెం. స్మాల్ పెప్సీ బాటిల్ + 1 నెం. లేస్ / పాప్‌కార్న్ ప్యాకెట్) చొప్పున అమలుపరచుటకు మరియు సందర్శకుల సౌకర్యార్థం ఉదయం 11 గం.ల నుండి రాత్రి 9 గం.ల వరకు పై 3 పార్కులు తెరచి ఉంచు నిమిత్తము స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.H1-160540/10).

47/80- విజయవాడ నగరపాలక సంస్థ వారి మాకినేని బసవపున్నయ్య స్టేడియం, సింగ్‌నగర్ నందు ఆటలు మరియు క్రీడల నిర్వహణకుగాను లీజుకు అద్దె రూ.1000/-లు గత 5 సం.ముల నుండి వసూలు చేయుచున్నాము.

ప్రస్తుతము ఈ స్టేడియం నందు ప్రతినెల వచ్చు ఆదాయములకన్నను స్టేడియం నందు పనిచేయు వర్కర్లకు, కోచ్‌లకు మరియు విద్యుత్ ఖర్చులు చెల్లించుటకుగాను అధిక వ్యయము అగుచున్నది.

గత 4 నెలల నుండి అనగా జులై-2010 నుండి అక్టోబరు-2010 వరకు వచ్చిన / మరియు చెల్లించిన ఆదాయ వ్యయ వివరములను ఇందు సమర్పించడమైనది.

కావున మాకినేని బసవపున్నయ్య స్టేడియం, సింగ్‌నగర్ నందు ఆటలు మరియు క్రీడల నిర్వహణకుగాను రోజువారీ అద్దె రూ.1,000/-ల నుండి రూ.2,000/-లు స్పోర్ట్సు అసోసియేషన్లకు, ప్రైవేట్ యూత్ స్పోర్ట్సు మీట్‌లకు రూ.5,000/-లు రోజుకు మరియు సభలు, సమావేశములకు రూ.10,000/-లు రోజుకు పెంపుదల చేయుచూ మరియు ఇతర కార్యక్రమములకు కమీషనరు గారు అద్దెను నిర్ణయించు విధానముతో స్థాయీ సంఘము వారికి వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.DS.161110/2010).

48/81- విజయవాడ నగరపాలక సంస్థ వారి సర్ విజ్జి స్విమ్మింగ్ పూల్, గాంధీ నగర్ నందు నెలవారీ రుసుములను 2005వ సం.ము నుండి ఈ క్రింది విధంగా వసూలు చేయుచున్నాము.

1. పెద్దలకు నెలకు రూ.200/-
2. విద్యార్థినీ / విద్యార్థులకు నెలకు రూ.100/-లు
   (18 సం.ముల లోపు వారికి మాత్రమే)
3. పిల్లలకు నెలకు రూ.100/-లు
   (12 సం.ముల లోపు వారికి మాత్రమే)

ప్రస్తుతము స్విమ్మింగ్ పూల్ నందు ప్రతి నెల వచ్చు ఆదాయము కన్ననూ చెల్లించుచున్న విద్యుత్ ఛార్జీలు, వర్కర్లు మరియు కోచ్‌ల యొక్క వేతనములు అధిక వ్యయము అగుచున్నది.

గత 4 నెలల నుండి అనగా జులై-2010 నుండి అక్టోబరు-2010 వరకు వచ్చిన / మరియు చెల్లించిన ఆదాయ, వ్యయ వివరములను ఇందు సమర్పించడమైనది మరియు మరమ్మత్తులు చేయించుచున్నందున పూల్‌ను నిలుపుదల చేసినందున విద్యుత్ ఛార్జీలు చాలా తక్కువగా చెల్లించుచున్నాము.

కావున సర్ విజ్జి స్విమ్మింగ్ పూల్, గాంధీ నగర్ నందు ప్రస్తుతము వసూలు చేయుచున్న నెలవారీ రుసుములను ఈ క్రింద తెలిపిన విధముగా పెంపుదల చేయవలసియున్నది. వాటి యొక్క వివరములను ఈ క్రింది విధముగా తెలియపర్చడమైనది.

<u>నెలవారీ రుసుములు</u> :

| క్రమ సంఖ్య | | ప్రస్తుతము వసూలు చేయుచున్నది | పెంపుదల చేయవలసినది |
|---|---|---|---|
| 1 | పెద్దలకు | రూ.100/- | రూ.300/- |
| 2 | విద్యార్థినీ/విద్యార్థులకు (18 సం.ముల లోపు వారికి) | రూ.100/- | రూ.200/- |
| 3 | పిల్లలకు (12 సం.ముల లోపు వారికి) | రూ.100/- | రూ.150/- |

పైన తెలిపిన ప్రకారం సర్ విజ్జి స్విమ్మింగ్ పూల్, గాంధీ నగర్ నందు నెలవారీ రుసుమును వసూలు చేయుటకుగాను స్థాయీ సంఘము వారికి వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.DS-161108/10)

49/82 - దేశములోని నగరాలలో 35 మెట్రోపాలిటిన్ నగరంగా మరియు ఆంధ్రప్రదేశ్‌లో 3వ పెద్ద నగరమైన విజయవాడ యొక్క జనాభా 2001 నాటి లెక్కల ప్రకారం 0.85 మిలియన్లు మరియు దీని విస్తీర్ణము 61.88 చదరపు కిలో మీటర్లుగా ఉన్నది.

రోజు రోజుకు పెరుగుతున్న జనాభా వల్ల ట్రాఫిక్ నియంత్రణ వంటి సేవలు మీద అత్యధిక వత్తిడిని కల్గిస్తున్నవి. అందువలన ప్రస్తుత నగర అవసరాలను తీర్చడానికి, రద్దీ సమయములలో ట్రాఫిక సమస్యను క్రమబద్దీకరించే నిమిత్తం ఈ దిగువ రద్దీ ప్రదేశములలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి (స్కై వాక్) లను ఏర్పాటు చేయుటకు నిర్ణయించడమైనది.

(1) బందరు రోడ్డులో బీసెంటు రోడ్డు నుండి రాఘవయ్య పార్కు వరకు
(2) బందరు రోడ్డులో P.W.D. గ్రౌండ్ నుండి Z.P. గెస్ట్ హౌస్ వరకు
(3) నిర్మల కాన్వెంట్ జంక్షన్ దగ్గర వేళాంగిణి మాత చర్చి నుండి లక్ష్మీ విలాస్ బ్యాంకు వరకు
(4) గుణదల మేరీమాత చర్చి దగ్గర (ఏలూరు రోడ్డు)
(5) SRR & CVR గవర్నమెంట్ డిగ్రీ కాలేజి దగ్గర (ఏలూరు రోడ్డు)
(6) రింగ్ రోడ్డు రామవరప్పాడు వద్ద (ఏలూరు రోడ్డు)
(7) ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుండి RTO ఆఫీసు / పోలీసు పేరెడ్ గ్రౌండ్సు (బందరు రోడ్డు)

స్కై వాక్ వలన పాదచారులకు క్రింది సౌకర్యములు కలుగుతాయి :

(1) ఎస్కలేటర్స్
(2) ఇంటర్‌నెట్ కేఫ్‌లు
(3) ఫుడ్ కోర్టులు

ఈ ప్రాజెక్టులను PPP తరహాలో BOT క్రింద నిర్మించవచ్చును. ఆమోదము పొందిన బిడ్డరు అడ్వరుటైజ్‌మెంట్, ఇంటర్‌నెట్ కేఫ్ మరియు ఫుడ్ కోర్టులు ద్వారా ఆదాయము పొందవచ్చును.

కావున విజయవాడ నగరములో ప్రస్తుతము ఉన్న ట్రాఫిక్ సమస్యలకు ప్రత్యామ్నాయముగా పై తెలిపిన ప్రాంతాలలో కేవలము పాదచారులకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను (స్కై వాక్) నిర్మించుటకు, EOI ద్వారా బిడ్డర్లను ఆహ్వానించుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుతూ ఆఫీసు వారి సూచన చదవటమైనది. (Rc.A.C.(Projects)-161752/10).

50/83- నగరపాలక సంస్థ ఆధ్వర్యములో నిర్వహించుచున్న మూడు ప్రదేశాలలోని స్విమ్మింగ్ పూల్స్ అనగా సర్ విజ్జి స్విమ్మింగ్ పూల్, గాంధీ నగర్; కె.ఎల్.రావు స్విమ్మింగ్ పూల్, వన్ టౌన్ మరియు గురునానక్ కాలనీ స్విమ్మింగ్ పూల్‌లలోని కె.యల్.రావు స్విమ్మింగ్ పూల్ మరియు గురునానక్ కాలనీ స్విమ్మింగ్ పూల్‌ల నిర్వహణ ప్రస్తుతము పెరిగిన జీత భత్యములు, రిపేర్లు మొదలైన కాలణముల వలన స్విమ్మింగ్ పూల్స్ యొక్క నిర్వహణ వ్యయము కూడా పెరిగియున్నది.

కావున, కె.యల్.రావు స్విమ్మింగ్ పూల్ మరియు గురునానక్ కాలనీ స్విమ్మింగ్ పూల్‌లను PPP పద్ధతిలో E.O.I. పిలిచి ఏజెన్సీ ఫైనలైజ్‌చేసి కార్పోరేషన్‌కు శాఖాపరమైన చర్య తీసుకొనుటకు కమీషనర్ గారికి అధికారము ఇవ్వవలసినదిగా స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.డి.ఎస్.161756/10).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## పు ర ప రి పా ల నా శా ఖ

శ్రీ ఇ. అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి మరియు
ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్,
నగరపాలక సంస్థ,
వి జ య వా డ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

తేది: -12-2010

ఆర్యా,

విషయము:- సమావేశములు - స్థాయీ సంఘ సాధారణ సమావేశములు - తీర్మానములు- పంపుట - గురించి.

-:-

డి.24-11-2010 బుధవారము సాయంత్రము గం.5.00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ ఇన్‌ఛార్జి.

నకలు:- అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
,, కమీషనరు గారికి.

### డి.24-11-2010 బుధవారము సాయంత్రము గం.5.00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు

1/34 - ధృవపర్చడమైనది.

2/35 - పర్మినెంటు కన్‌స్ట్రక్షన్ కాకుండా పర్యావరణమునకు మరియు ఇరిగేషన్ డిపార్టుమెంట్ వారికి అభ్యంతరము లేకుండా ఏర్పాటుకు ఆమోదించడమైనది.

3/36 - సదరు రేట్లపై పేపరు ప్రకటన చేసిన పిదప తిరిగి ఆమోదము కొరకు ఉంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

4/37 మరియు 5/38 } ఆమోదించడమైనది.

6/39 - ముటేషన్ పద్ధతిపై లీజుదారుని నుండి అగ్రిమెంటు తీసుకొని లీజుకిచ్చుటకు ఆమోదించడమైనది.

7/40- రేట్సు వెరిఫికేషన్ రిపోర్టును తెప్పించి పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించటమైనది.

8/41 మరియు 9/42 } ఆమోదించడమైనది.

10/43 - 89 రోజుల తరువాత డిస్-కంటిన్యూ చేయవలసినదిగా కోరుతూ ఆమోదించడమైనది.

11/44 నుండి 37/70 వరకు } ఆమోదించడమైనది.

38/71 - రికార్డు చేయడమైనది.

39/72 - సంవత్సరమునకు రూ.50,000/-లు అద్దెగా 3 సంవత్సరములకు ఆమోదించడమైనది.

40/73 నుండి
50/83 వరకు } ఆమోదించడమైనది.

సం./- ఇ. అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- పీయూష్ కుమార్,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //

ఎజెండాలోని 38/71 వ అంశమునకు అనుబంధము:-  విజయవాడ నగరపాలక సంస్థ

ది.20-11-2010వ తేదీతో ముగియు వారాంతమునకు జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ఆదాయ వ్యయాల స్టేటుమెంటు మరియు జమా ఖర్చుల వివరములు

| వివరములు | ప్రారంభ నిల్వ ది.24-10-2010 నుండి (రూ.) | ఆదాయము (రూ.) | మొత్తము (రూ.) | వ్యయము (రూ.) | అంత్య నిల్వలు ది: 20-11-2010 వరకు (రూ.) |
|---|---|---|---|---|---|
| 1) జనరల్ ఫండ్స్ | 44,33,754-00 | 11,62,40,351-00 | 12,06,74,105-00 | 10,96,39,274-00 | 1,10,34,831-00 |
| 2) విద్య ఫండ్స్ | 25,82,458-00 | --- | 25,82,458-00 | --- | 25,82,458-00 |
| 3) యల్.సి.యస్.ఫండ్స్ | 8,20,686-00 | --- | 8,20,686-00 | --- | 8,20,686-00 |
| 4) యం.పి.గ్రాంటు ఫండ్స్ | 5,27,935-00 | --- | 5,27,935-00 | --- | 5,27,935-00 |
| 5) యస్.జె.యస్.ఆర్.వై.ఫండ్స్ | 28,34,644-00 | --- | 28,34,644-00 | --- | 28,34,644-00 |
| 6) పావలా వడ్డీ | 49,084-00 | --- | 49,084-00 | --- | 49,084-00 |
| 7) బాలికా సమృద్ధి పథకము | 67,750-00 | --- | 67,750-00 | --- | 67,750-00 |
| 8) ఎస్కో ఎక్కౌంట్ | 10,806-00 | --- | 10,806-00 | --- | 10,806-00 |
| 9) ఎ.పి.యు.ఆర్.ఎం.ఎస్.పి., | 279-00 | --- | 279-00 | --- | 279-00 |
| 10) పి.ఎఫ్. అక్కౌంటు | 13,81,686-00 | 10,00,000-00 | 23,81,686-00 | 11,86,478-00 | 11,95,208-00 |
| 11) యు.జి.డి.అక్కౌంటు General | 10,04,814-00 | 24,05,777-00 | 34,10,591-00 | 25,00,000-00 | 9,10,591-00 |
| 12) 12th ఫైనాన్స్ సాలిడ్ వేస్ట్ | 68,713-00 | --- | 68,713-00 | --- | 68,713-00 |
| 13) WATER SUPPLY General | 5,13,248-00 | 2,80,333-00 | 7,93,581-00 | --- | 7,93,581-00 |
| 14) WATER SUPPLY (JNNURM) 35.48 | 27,944-00 | --- | 27,944-00 | --- | 27,944-00 |
| 15) JNNURM U.G.D. | 6,77,095-00 | 15,53,455-00 | 22,30,550-00 | 15,53,455-00 | 6,77,095-00 |
| 16) JNNURM S.W. DRAINS 49.12 | 15,316-00 | 25,00,000-00 | 25,15,316-00 | 25,00,000-00 | 15,316-00 |
| 17) JNNURM BSUP (H) 258.74 | 96,885-00 | --- | 96,885-00 | --- | 96,885-00 |
| 18) JNNURM BSUP 3.70 | 28,847-00 | --- | 28,847-00 | --- | 28,847-00 |
| 19) JNNURM WATER SUPPLY UTILITY 72.31 | 42,389-00 | 5,72,009-00 | 6,14,398-00 | 5,72,009-00 | 42,389-00 |
| 20) JNNURM STP | 3,70,849-00 | --- | 3,70,849-00 | --- | 3,70,849-00 |
| 21) JNNURM BSUP, CIRCLE-II 59.83 | 25,552-00 | 1,29,103-00 | 1,54,655-00 | 1,29,103-00 | 25,552-00 |
| 22) JNNURM BSUP - CIRCLE-II & III 26.48 | 618-00 | --- | 618-00 | --- | 618-00 |
| 23) JNNURM BRTS 152.64 | 1,46,002-00 | --- | 1,46,002-00 | 22,985-00 | 1,23,017-00 |
| 24) RAJEEV PALLEBATA | 27,65,814-00 | --- | 27,65,814-00 | --- | 27,65,814-00 |
| 25) JNNURM HOUSING, CIRCLE-I 190.88 | 5,49,138-00 | --- | 5,49,138-00 | --- | 5,49,138-00 |
| 26) REPAIRS TO VAMBAY COLONY 7.73 | --- | --- | --- | --- | --- |
| 27) MUNICIPAL SOLID WASTE 58.05 | --- | 30,37,233-00 | 30,37,233-00 | 30,37,233-00 | --- |
| 28) RESTORATION OF ROADS 36.25 | --- | --- | --- | --- | --- |
| 29) JAKKAMPUDI LAY-OUT | --- | --- | --- | --- | --- |
| 30) NORTHERN PART OF VJA.CITY 178.15 | --- | 10,00,000-00 | 10,00,000-00 | 10,00,000-00 | --- |

దిః 24-10-2010 నుండి దిః 20-11-2010తో ముగియు కాలమునకు జమా ఖర్చుల పట్టిక :

| జమలు: | | రూ. పై. |
|---|---|---|
| పన్నులు | -- | 1,20,68,254-00 |
| ఇతర జమలు | -- | 8,85,72,097-00 |
| స్టాంపు డ్యూటీ మరియు ఇతర జమలు | -- | 1,56,00,000-00 |
| | మొత్తము : | 11,62,40,351-00 |

ఖర్చులు:

| | | |
|---|---|---|
| ఉద్యోగుల జీతముల చెల్లింపు | -- | 1,79,94,849-00 |
| ఉద్యోగుల సప్లిమెంటరీ బిల్లులు | -- | 37,29,063-00 |
| పి.హెచ్. వర్కర్ల జీతములు | -- | 1,36,04,078-00 |
| కాంట్రాక్టు ఉద్యోగుల జీతములు | -- | 4,49,847-00 |
| టైమ్ స్కేల్ ఉద్యోగుల జీతములు | -- | 17,40,441-00 |
| స్కూల్ కంటింజెంట్ బిల్లులు | -- | 3,57,324-00 |
| ఉద్యోగుల సర్వీసు రికవరీలు | -- | 50,82,730-00 |
| రిటైర్డు ఉద్యోగుల ఇ.యల్., జి.ఐ.ఎస్., బిల్లులు | -- | 12,90,874-00 |
| కోర్టు రికవరీలు | -- | 1,68,723-00 |
| కాంట్రాక్టు లేబరు బిల్లులు | -- | 90,77,040-00 |
| ఆర్.సి.హెచ్. జీతములు | -- | 3,71,424-00 |
| యు.సి.డి. సి.ఓస్., జీతములు | -- | 2,86,000-00 |
| కోచ్‌ల రెమ్యూనరేషన్ | -- | 1,79,918-00 |
| డ్వాక్రా గ్రూపుల బిల్లులు | -- | 1,02,43,983-00 |
| ఉద్యోగుల మెడికల్ రియింబర్సుమెంట్ | -- | 2,99,840-00 |
| ఎడ్వర్‌టైజ్‌మెంటు ఛార్జీలు | -- | 4,12,214-00 |
| మ్యారేజ్ అడ్వాన్సులు, పండుగ అడ్వాన్సులు | -- | 7,39,000-00 |
| మట్టి ఖర్చులు | -- | 75,000-00 |
| పార్కు కమిటీల బిల్లులు | -- | 4,51,721-00 |
| Horticulture Sec. బిల్లులు | -- | 1,44,254-00 |
| లీగల్ ఛార్జీలు | -- | 1,000-00 |
| ఆయిలు బిల్లులు | -- | 30,38,114-00 |
| వెహికల్స్ ఇన్సూరెన్సు | -- | 1,57,433-00 |
| వెహికల్ డిపో బిల్లులు | -- | 13,35,806-00 |
| వెహికల్స్ హైర్ ఛార్జెస్ | -- | 15,57,516-00 |
| స్టేషనరీ బిల్లులు | -- | 1,84,054-00 |
| పి.ఆర్.ఓ. సెక్షన్ బిల్లులు | -- | 32,582-00 |
| వాయిస్ సెక్షన్ బిల్లులు | -- | 25,300-00 |
| ఫోను బిల్లులు | -- | 5,18,695-00 |
| ఇంజనీరింగ్ సెక్షన్ 'సి' బిల్లులు | -- | 1,88,713-00 |
| రియల్ ఎనర్జీ బిల్లులు | -- | 21,65,836-00 |
| ఏ.పి.ఎస్.పి.డి.సి. వారికి చెల్లింపు | -- | 4,35,554-00 |

| | | |
|---|---|---|
| హెచ్.టి.సి.సి., ఛార్జీలు | -- | 69,77,954-00 |
| ఎల్.టి.సి.సి., ఛార్జీలు | -- | 71,32,181-00 |
| సులభా సర్వీసు ఛార్జీలు | -- | 1,23,676-00 |
| హెల్త్ సెక్షన్ బిల్లులు | -- | 6,28,850-00 |
| 50% శానిటేషన్ బిల్లులు | -- | 1,16,433-00 |
| క్లోరిన్ గ్యాస్ బిల్లుళు | -- | 5,63,105-00 |
| ఆలమ్ బిల్లులు | -- | 8,69,186-00 |
| పోస్టల్ ఛార్జీలు | -- | 14,203-00 |
| ఎలక్షన్ అడ్వాన్సు | -- | 15,000-00 |
| Census అడ్వాన్సు | -- | 1,000-00 |
| టి.పి. సెక్షను బిల్లులు | -- | 3,05,507-00 |
| టి.డి.ఎస్., చెల్లింపు | -- | 7,07,433-00 |
| Contractors Work Bills డిపాజిట్లు | -- | 77,22,541-00 |
| కాంట్రాక్టర్సు ఐ.టి., వ్యాట్, లేబర్ సెస్ చెల్లింపు | -- | 11,61,322-00 |
| ఇ.ఎస్.ఐ., ఇ.పి.ఎఫ్., బిల్లులు; ఇన్సూరెన్సు | -- | 69,61,955-00 |
| మొత్తము : | -- | 10,96,39,274-00 |

సం./- అశోక్ మౌర్య ఏలూరి,
ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్, విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

22-11-10